ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

మంగళవారం | 21-04- 2026 సంపుటి: 17, సంచిక: 19, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ఎడిటర్: కలకొండ రామకృష్ణ◆

## కాళేశ్వరం ప్రాజెక్టును

# రిపేర్ చేస్తాం

### కాళేశ్వరం కూలిపోవడం కేసీఆర్ అవినీతికి నిదర్శనం: సీఎం రేవంత్‌రెడ్డి



- మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి
- కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో అవినీతి
- నిజాలు బయటపడతాయని తెలిసి హడావుడిగా కేసీఆర్ అండ్ కో మీటింగ్
- కాళేశ్వరంలో దోషులను వదిలేది లేదు
- దోషులను శిక్షించేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్తాం

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాకలం) :** కాళేశ్వరం ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అద్భుతమని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని పేర్కొన్నారు. సోమవారం మేడిగడ్డ బ్యారేజీను పరిశీలించి ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఎన్డీఎస్ఏ నిపుణులు, ఇరిగేషన్ అధికారులతో సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ జైన్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**ఆ లోపాలపై స్పష్టత వచ్చింది..**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లోపాలపై ఎలా ముందుకెళ్లాలో ఓ స్పష్టత వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమస్యను అర్థం చేసుకోవడమే సగం పరిష్కారమని చెప్పుకొచ్చారు. సమస్యను పూర్తిగా అర్థం చేసుకున్నాకే అధికారులు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సేకరించిన శాంపిల్స్ రిజల్ట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి పనిలో ఎన్డీఎస్ఏ అప్రూవల్ తీసుకుని పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## మళ్లీ వచ్చేది 100 % బీఆర్ఎస్సే

### అధికారం లోకి రాగానే హైడ్రా రద్దుపైనే

# నా తొలి సంతకం



- మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా..?
- కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారం
- నేను సభ పెడితేనే రెండోవిడత రైతుబంధు ఇస్తారా..?
- జగిత్యాల సభలో కేసీఆర్

**జగిత్యాల, ఏప్రిల్ 20 (ప్రజాకలం) :** తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్షంలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు.

**బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డి..**

ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండె ధైర్యంతో పార్టీ మారాలనే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతోమందికి ఆదర్శమని ప్రశంసించారు.

తరువాయి 2వ పేజీలో...

## హరీష్ రావు కాదు..

# కాళ్ళేశ్వరావు



### సిద్దిపేటకే వస్తా.. చర్చకు సిద్ధమా..?

- రుణమాఫీ పై మాట్లాడే నైతిక హక్కు హరీష్ కు ఉందా..?
- దేశంలోనే రెండు లక్షలు ఒకే సారి రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ది
- విలేకర్ల సమావేశంలో హరీశ్ రావు పై మంత్రి తుమ్మల ధ్వజం
- బీ.ఆర్.ఎస్ లో తగిన ప్రాధాన్యం లేక హరీష్ రావు మెంటల్ బ్యాలెన్స్ తప్పారన్న తుమ్మల

**ఖమ్మం ఏప్రిల్ 20 (ప్రజాకలం) :** తన్నీరు హరీష్ రావు కాదు.. కాసుల రావు, కమీషన్ల రావు, కాళ్ళేశ్వరరావు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నామకరణం చేశారు. కమీషన్ల కోసం ఆరాటపడేది నేనా..? కాళ్ళేశ్వర రావా..? చర్చకు సిద్ధమని, సిద్దపేట రమ్మంటావా..? అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హరీష్ రావు సవాల్ విసిరారు. నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఏం లేదు అన్నారు. సోమవారం ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ మంత్రి హరీష్ రావు పై ధ్వజమెత్తారు. భూకబ్జాలు గూర్చి నీతులు చెప్పే హరీష్ రావు నిన్న మీటింగ్ పెట్టింది కబ్జా కోరుల స్థలంలోనే అని ఆరోపించారు. కాళేశ్వరరావుగా ముద్రపడ్డ హరీష్ రావు కాంగ్రెస్ కు నీతులు చెబుతున్నారని దుయ్యబట్టారు. హరీష్ రావు సొంత పార్టీలో రాజకీయ భవిష్యత్ కోసం మానసిక దౌర్భాగ్యంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.

2లో

# చిప్స్ నుంచి షిప్స్ వరకు..

### భారత్-దక్షిణ కొరియా సంబంధాలు కొత్త దశలోకి: ప్రధాని మోదీ

- మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్
- ఇరు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలు



**న్యూఢిల్లీ :** భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించు కునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

# కాంగ్రెస్ వంచన

### మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ



- దేశాన్ని విభజించడమే వారి లక్ష్యం
- రాష్ట్రాన్ని దోచుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి
- ఎంపీ తేజస్వి పక్షాన క్షమాణలు కోరుతున్నా
- కేంద్రమంత్రి శోభా కరంద్లాజే

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (ప్రజాకలం) :** భారత మహిళల చరిత్రలో ఏప్రిల్ 17 ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని, రాహుల్‌గాంధీ నాయకత్వంలోని ఇండియా కూటమి దేశంలోని మహిళలతోపాటు మొత్తం దక్షిణ భారతదేశాన్ని ఘోరంగా మోసం చేసిందని కేంద్రమంత్రి శోభా కరంద్లాజే మండిపడ్డారు. గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని విమర్శించారు.

తరువాయి 2వ పేజీలో...

# కేజ్రీవాల్‌కు గట్టి దెబ్బ

### రీక్యూసల్ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

**ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం అనుమానాల ఆధారంగా న్యాయమూర్తి సమగ్రతను సవాలు చేయడం తగదు: జస్టిస్ స్వరణ్‌కాంత్**



**న్యూఢిల్లీ:** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో జస్టిస్ స్వరణ్ కాంత శర్మను విచారణను నుంచి తప్పించాలని కోరుతూ పిటిషన్ వేసిన ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తదితరులకు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన విశ్వసనీయతను, నిష్పాక్షికతను ప్రశ్నిస్తూ దాఖలైన ఈ పిటిషన్‌ను తోసిపుచ్చుతున్నట్లు జస్టిస్ స్వరణ్‌కాంత్ శర్మ స్పష్టం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం అనుమానాల ఆధారంగా న్యాయమూర్తి సమగ్రతను సవాలు చేయడం తగదని అన్నారు.

'నేను పెన్‌తో జడ్జిమెంట్ రాయడం మొదలు పెట్టినప్పుడు కోర్టుగది నిశ్శబ్దంగా మారిపోయింది. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసిన న్యాయమూర్తిపై ఎంత గురుతర బాధ్యత ఉంటుందో ఇది చెబుతోంది. దటీజ్ భారత్. ఇది ఒకరకంగా నాకు పరీక్ష. నేను తప్పుకుంటే ఆరోపణల్లో నిజం ఉందంటారు. తప్పుకోకుండా వ్యతిరేకంగా తీర్పు ఇస్తే పక్షపాతం అంటారు.

తరువాయి 2వ పేజీలో...


## మణిపూర్ మంటలకు బీజేపీనే కారణం

- రాహుల్ గాంధీ



2లో

## కలం కౌంటర్



# కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

మాజీ మంత్రి హరీశ్‌రావును.. కాళేశ్వర్ రావు అని అప్పటి గవర్నర్ నరసింహన్‌తో చెప్పించారని ప్రస్తావించారు. కేసీఆర్ అవినీతిని ప్రకృతే గుర్తించి మొదట బయటకు తీసిందని తెలిపారు. 2023 ఎన్నికల ముందు కాళేశ్వరం కూలిపోయిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాల్లో కాళేశ్వరం విఫలమైందని ఎన్డీఎస్‌ఏ రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు.

**సీబీఐ విచారణ ఎందుకు జరపలేదు..**

కాళేశ్వరంపై శాసనసభలో చర్చించి సీబీఐ విచారణకు ఆదేశించామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తొమ్మిది నెలలైనా కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తీర్మానం పంపిందని అన్నారు. కేసీఆర్, హరీశ్‌రావును జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్‌రెడ్డి ఆనాడు అనలేదా అని ప్రశ్నించారు. కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు. అంతకుముందు సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ ఇప్పటి వరకూ చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని నిలదీశారు. కాళేశ్వరం విచారణపై సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది..? అని నిలదీశారు. తాము పదే పదే లేఖలు రాసినా ఎందుకు స్పందిచడం లేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరంపై లక్షకోట్లు ఖర్చుచేసి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. దీనిని తాము వదిలేయలేక, దీనిపై ఖర్చు చేయలేక సాంకేతిక నిపుణులతో ఇక్కడికి వచ్చామని అన్నారు.

**కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేస్తాం..**

కాళేశ్వరం ప్రాజెక్టను రిపేర్ చేయాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సమావేశానికి అధికారులతో, సాంకేతిక నిపుణులతో చర్చించాలని నెల రోజుల ముందే ప్లాన్ చేశామని తెలిపారు. నిజాలు బయటపడతాయని తెలిసి నేడు హడావుడిగా కేసీఆర్ అండ్ కో ఓ మీటింగ్ పెట్టుకుందని.. అయినా మేం అనుమతులు ఇచ్చామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు తెలివితో మాట్లాడుతున్నారో, తెలివిలేక మాట్లాడుతున్నారో తెలియట్లేదని ఎద్దేవా చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ఈ ప్రాజెక్టుకు ప్రాణవాయువు అని ఉద్ఘాటించారు. హరీశ్‌రావు నిక్కర్‌తో తిరక్కముందే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉందని విమర్శించారు. ఎల్లంపల్లి నీటితోనే రాష్ట్రంలో అత్యధిక పంటలు పండించారని ప్రస్తావించారు. కాళేశ్వరంలో దోషులను వదిలేది లేదని హెచ్చరించారు.. దోషులను శిక్షించేందుకు అవసరమైన కార్యాచరణతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కూడా ఊరికే వదలబోమని.. రిపేర్లు చేసి నీరు అందిస్తామని పేర్కొన్నారు.

**అందుకే కేసీఆర్ మీటింగ్..**అయితే కేసీఆర్ హయాంలో చేసిన బండారం బయటపడుతుందని వాళ్లు మీటింగ్ పెట్టుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. సీబీఐ విచారణ జరుపుతారని బీజేపీ వాళ్ల కాళ్లు మొక్కించేందుకే హరీశ్‌రావు, వినోద్ రావు ఢిల్లీకి పోయారని విమర్శించారు. కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తారని తెలిసి బీజేపీ నేతల కాళ్లు పట్టుకునేందుకు హరీశ్‌రావు ఢిల్లీకి పరుగెత్తారని విమర్శించారు. మీడియా బయటపెట్టినా వాళ్లు ఈ విషయంపై ఎలాంటి ప్రకటన ఎందుకు చేయలేదని నిలదీశారు. బీజేపీని అడ్డుపెట్టుకుని అవినీతి కేసుల నుంచి బయటపడతామంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అవసరమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తామన్నారు. హరీశ్‌రావు ఢిల్లీ రహస్య పర్యటన మీడియా బయట పెట్టిందని తెలిపారు. హరీశ్‌రావు రహస్య పర్యటన వెనక మతలబు ఏంటో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఎవరెవరిని కలిశారో హరీశ్‌రావు బయటపెట్టాలని సవాల్ విసిరారు. జడ్జిమెంట్ ప్రకటించకముందు వాదించడానికి వీలుండదని అన్నారు. మరి న్యాయవాదులను కలవడానికి వెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

**తెలంగాణను సస్యశ్యామలం చేస్తాం..**

గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలని 1975 లో జలగం వెంగళరావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో 2009లో రూ.38, 063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలు పెట్టారని పేర్కొన్నారు. ప్రాణహిత చేవెళ్లకు రూ.11,700 కోట్లు ఖర్చు చేశారని ప్రస్తావించారు. ప్రాణహిత చేవేళ్లతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కెసీఆర్ రీడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు అంచనాలు మార్చారని ఆగ్రహించారు. అంచనాలను రూ.1లక్షా 50 వేల కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. 2016లో మొదలుపెట్టిన మేడిగడ్డను 2019లో పూర్తిచేశామని ప్రారంభించారని తెలిపారు. ఇది అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందారని మండిపడ్డారు. 2023లోనే మేడిగడ్డ కుప్పకూలిందని అన్నారు. అన్నిటినీ దాచిపెట్టి 2023 ఎన్నికల్లో ప్రయోజనం పొందాలనుకున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023, నవంబర్ 1వ తేదీన ఎన్డీఎస్‌ఏ ప్రాథమిక రిపోర్ట్ కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందని ప్రస్తావించారు. ఆ నివేదికను కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ దోపిడీపై పీసీ ఘోష్ కమిటీ సంపూర్ణ నివేదిక ఇచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# హరీష్ రావు కాదు.. కాళ్ళేశ్వరరావు

మొదటి పేజీ తరువాయి...

కబ్జాదారుడు, అవినీతి కాంట్రాక్టర్ ను పక్కన పెట్టుకుని మాకు నీతులు చెబుతున్నారని అన్నారు. సిగ్గు లేకుండా ఏ మోహం పెట్టుకుని మళ్ళీ అధికారంలోకి వస్తామని చెబుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు కు లేదని, దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒకే సారి రెండు లక్షల కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని కొనియాడారు. మీ పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. కబ్జాలు కమీషన్ల విషయంలో దేశంలోనే ఏ పార్టీకి లేని చరిత్ర మీకుందని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి లో సీతారామ ప్రాజెక్టు గూర్చి మీ గొప్పగా చెబుతున్నారు కానీ మీ పాలనలోనే పడావు పడేసిన సంగతి మర్చిపోతే ఎలా అని గుర్తు చేశారు. సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతులు లేకుండా కమీషన్ల కోసం ప్రాజెక్ట్ ను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మీ పాలనలో నిలిచిన సీతారామ ప్రాజెక్టు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పూర్తి చేస్తున్నామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు గూర్చి మాట్లాడే నైతిక హక్కు మీకు ఉందా..? అని ప్రశ్నించారు.

**సిద్దిపేటకు వస్తా చర్చకు సిద్ధమా..?**

కమీషన్ల తీసుకునేదేవరో.. కాసులు వెనకేసుకుందేవరో..? రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందేవరో..? చర్చించుకుందాం.. సిద్దిపేటకు రమ్మంటావా..? అంటూ మాజీ మంత్రి హరీష్ రావు కు తుమ్మల సవాల్ విసిరారు. నీ సిద్దిపేటకు వస్తా.. రైతాంగం శ్రేయస్సు కోసం స్ట్రాటజిక్ లొకేషన్ లో పెట్టిన పామాయిల్ ఫ్యాక్టరీ పై చర్చకు సిద్ధమా..? అని ప్రశ్నించారు. హరీష్ రావు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ప్రజలు అన్ని చూస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఆ ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు.

**రైతుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన స్కీములను ప్రవేశపెట్టింది అన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను నట్టేటా ముంచేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యానికి బోనస్ ఇచ్చి అందుకుంటున్నామని తెలిపారు. రైతుల కోసమే రైతు భరోసా ఇస్తున్నామని, యంత్రలక్ష్మి పథకం ద్వారా రైతులకు వ్యవసాయ పరికరాలను సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. హరీష్ రావు స్వంత నియోజకవర్గంలోనే రైతులకు మేలు చేసే పామాయిల్ ఫ్యాక్టరీని ప్రారంభించామని, ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ రోజు రెండవ దఫా రైతు భరోసా నిధులను సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా విడుదల చేస్తున్నామని, అందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, గిడ్డంగుల శాఖ చైర్మన్ నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వంచన

మొదటి పేజీ తరువాయి...

ప్రజలను రేవంత్‌రెడ్డి దోచుకుంటు న్నారని, ఇలా చేస్తున్న ఆయనపై ఏ కేసు పెట్టాలని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు, ఎంపీ డీకే అరుణతో కలిసి ఆమె మాట్లాడారు. లోక్‌సభలో రాహుల్‌గాంధీ తీరు సరిగా లేదని విమర్శించారు. మహిళలు చిరకాలంగా కోరుకుంటున్న 33 శాతం రిజర్వేషన్ బిల్లుతోపాటు దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనా లను కాపాడేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును తీసుకువచ్చిందని గుర్తు చేశారు. జనాభా నియంత్ర ణ పాటిస్తున్న దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో జనగణన తర్వాత ఎలాంటి అన్యాయం జరగకుండా రక్షణ కల్పించడమే ప్రధాని మోదీ ఉద్దేశమని స్పష్టంచేశారు. అయితే పార్లమెంటులో ఈ బిల్లులు విఫలమైనప్పుడు కాంగ్రెస్, ఇండీ కూటమి నాయ కులు దేశ ప్రయోజనాలను మరిచి, ఆ వైఫల్యాన్ని పండుగలా జరుపుకున్నారని, వారి నవ్వులు, హ గ్గులు దేశాన్ని ఉత్తర –దక్షిణంగా విభజించే కుట్రకు నిదర్శనమని మండిపడ్డారు. తమ పార్టీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా నొప్పిస్తే క్షమించాలని తెలంగాణ ప్రజలను కోరారు.

**గంట సమయం ఇస్తే కొత్త బిల్లు..**

దక్షిణ భారతానికి న్యాయం చేసే ఉద్దేశంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతామని, కేవలం ఒక గంట సమయం ఇస్తే కొత్త బిల్లును తీసుకువస్తామని ప్రతిపాదించినప్పటికీ ఇండీ కూటమి పార్టీలు దానిని తిరస్కరించాయని శోభా కరంద్లాజే ఆవేదన వ్యక్తంచేశారు. కేవ లం తమ రాజకీయ లాభాల కోసం, భవిష్యత్తులో ప్రాంతీయ విభేదాలను మరింత పెం చేలా వారు వ్యవహరించారని విమర్శించా రు. జనాబా లెక్కలతోపాటు కులగణన చేస్తున్నామని, ఈ లెక్కలన్నీ 2031 వరకు సమ గ్రంగా వస్తాయని చెప్పారు. 2029 ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు, దక్షిణ భారతదేశంలో లోక్‌సభ సీట్లు పెంచాలనే ఉద్దేశం తో మోదీ ఈ బిల్లును తీసుకొచ్చారని తెలిపారు. నేటి మహిళలు రక్షణ రంగంలో ఫైట ర్ జెట్లు నడుపుతూ దేశానికి సేవ చేస్తున్నారని, అయినప్పటికీ రాజకీయాల్లో వారికి సరైన అవకాశాలు రాకుండా కాంగ్రెస్ వంటి పార్టీలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో ముద్ర లోన్లలో 63– శాతం మహిళలకే దక్కాయన్నారు.

**కాంగ్రెస్‌లో ఒకే కుటుంబ మహిళలకు అవకాశం..**

కాంగ్రెస్‌లో మహిళలకు అవకాశం అంటే అది కేవలం ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీ వంటి ఒకే కుటుంబానికి పరిమితమని.. దీనికి భిన్నంగా బీజేపీ సామాన్య కుటుంబాల మహిళలకు ప్రతిభ ఆధారంగా ప్రాధాన్యం ఇస్తున్నదని కేంద్రమంత్రి శోభ చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళలలో సీట్లు పెంచే ప్రతిపాదనను అడ్డుకో వ డం ద్వారా ఇండీ కూటమి దక్షిణ భారతాన్ని మోసం చేసిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల తెలంగాణలో ఎంపీ సీట్లు 17 నుంచి 26కు, ఏపీలో 25 నుంచి 38కి పెరుగుతాయని, ఈ ప్రయోజనాన్ని ఇండీ కూటమి అడ్డుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ఆ పార్టీలో కేవలం వారసత్వ రాజకీయాలే నడుస్తాయని, రా హుల్ గాంధీ పార్లమెంట్‌లో తనను తాను మాంత్రికుడిని అని సంబోధించుకుంటూ అపరిపక్వంగా ప్రవర్తించారని విమర్శించారు. మహిళలను వంచించిన కా ంగ్రెస్, ఇండీ అలయెన్స్ పార్టీలు దేశ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

**రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి?**

తెలంగాణలో కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై, ప్రజలకు చేసిన అన్యాయం పట్ల రేవం త్ సర్కారుపై కేంద్రమంత్రి నిప్పులు చెరిగారు. గత ఎన్నికల సమయంలో మహి ళలకు రూ.2,500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్ల పెంపు, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు తులం బంగారం వంటి ఏ ఒక్క హామీని కూడా కాం గ్రెస్ అమలు చేయలేదని మండిపడ్డారు.

# మళ్లీ వచ్చేది 100 % బీఆర్ఎస్సే

మొదటి పేజీ తరువాయి...

జీవన్‌రెడ్డి చేరికతో బీఆర్ఎస్‌కు ఊపు వస్తోందన్నారు. జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా తాము పనిచేస్తామని వివరించారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు.

**తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయి..**

గతంలో తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లుగా చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని కొంతమంది తనను హేళన చేశారని గుర్తుచేశారు.

**'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అంటూ దీక్ష చేపట్టా..**

మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని కేసీఆర్ ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఎఫ్ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ జీూజ పెట్టి పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ఓ ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో మీరే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని.. అసెంబ్లీలోనే తాను చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఈ కాంగ్రెస్ హయాంలో మిషన్ భగీరథను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆగ్రహించారు.

**వెయ్యి జన్మలెత్తినా తాను చావను..**

తాను చావాలి అంటూ ఇప్పుడు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని కేసీఆర్ దుయ్యబట్టారు. తనను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు చస్తామా..? అని ఎద్దేవా చేశారు. తాను చావాలంటూ కాంగ్రెస్ నేతలు శాపాలు పెడితే తాను చస్తానా..? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు తాను తెలంగాణ అభివృద్ధి కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో సరిగా కరెంట్ వస్తోందా..? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు.. ఆలోచించి ఓట్లు వేయాలని ఆనాడే తాను చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని తాను చెప్పానని అన్నారు. ఒక్కసారే వేయాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒక్కోసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో తాము ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని విమర్శించారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి వెళ్లినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు. తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని స్పష్టం చేశారు.

**నేను సభ పెడితేనే రెండోవిడత రైతుబంధు ఇస్తారా..?**

తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ధర ఉండేదని కేసీఆర్ ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. ఈ కాంగ్రెస్ సర్కార్‌కు యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో తాను సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాల జీవితాలు ఆగమయ్యాయని చెప్పారు. ఈ ప్రభుత్వంలో అంతా దోపిడీ, గూండాగిరి, అరాచకాలేనని ఆరోపించారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతోందని ప్రశ్నించారు. ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పున: నిర్మాణం జరగాలని సూచించారు. ఈ కాంగ్రెస్ సర్కార్‌ను పోరాటం చేసి నిలదీయాల్సిందేనని హెచ్చరించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులను నిర్లక్ష్యంగా వదిలేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ పున: నిర్మాణ యజ్ఞం ప్రారంభం కావాలని సూచించారు. జగిత్యాల నుంచే జైత్రయాత్ర మొదలవ్వాలని.. కాంగ్రెస్ పోవాలి.. బీఆర్ఎస్ రావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

**హైడ్రా రద్దుపైనే నా తొలి సంతకం..**

హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా..? ఈ ప్రభుత్వ పని అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని అన్నారు. హైడ్రా రద్దుపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ చేయొద్దని తాను అనడం లేదని.. కానీ పేదల ఇళ్లు కూల్చివేయడం ఎందుకని..? నిలదీశారు. రైతులకు నష్టమనే మీటర్లు పెట్టడానికి తాను ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి మీటర్లు పెడుతోందని.. మీటర్ల ఏర్పాటుపై తాను యుద్ధం చేస్తానని కేసీఆర్ హెచ్చరించారు.

# కేజ్రీవాల్‌కు గట్టి దెబ్బ

మొదటి పేజీ తరువాయి...

నేను ఈ ఉచ్చులో పడను' అని స్వరణ్ కాంత్ శర్మ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలు, రాజకీయ నాయకులు బహిరంగంగా చేసే వ్యాఖ్యలు కోర్టు నిర్ణయాలను ప్రభావితం చేయలేవని, వాటిని సాక్ష్యాలుగా పరిగణించలేమని జస్టిస్ స్వరణ్ కాంత్ శర్మ స్పష్టం చేశారు. రాజకీయ నాయకుడి భార్య, పిల్లలు రాజకీయాల్లోకి వచ్చినప్పుడు, ఒక జడ్జి పిల్లలు న్యాయవాద వృత్తిలోకి రాకూడదని ఎలా చెబుతారు? ఇది న్యాయమూర్తుల కుటుంబానికి ఉన్న హక్కులను లాక్కోవడం కాదా? అని ఆమె ప్రశ్నించారు. జడ్జి కుటుంబసభ్యులు ఎలా జీవిస్తున్నారనే ప్రశ్నించే హక్కు ఏ కక్షిదారుకు ఉండదన్నారు. జడ్జి పిల్లలు ఎలా ఉండాలో కక్షిదారు శాసించడం ఏమిటని ప్రశ్నించారు. నిర్ధారణ కాని ఆరోపణలు చేయడం న్యాయవ్యవస్థకే కీడు చేయడం అవుతుందని ఆమె హెచ్చరించారు. ఇలాంటి దాడులకు భయపడి జడ్జి వైదొలిగితే తమకు నచ్చని న్యాయమూర్తిని తొలగించే సంప్రదాయం మొదలవుతుందని అన్నారు. నిరాధార ఆరోపణల కోసం బాధ్యతల నుంచి వైదొలిగే ప్రసక్తి లేదని జస్టిస్ శర్మ స్పష్టం చేశారు.

# మణిపుర్ మంటలకు బీజేపీనే కారణం: రాహుల్



కన్యాకుమారి: మణిపుర్‌లో తలెత్తిన తాజా ఉద్రిక్తతలపై బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. మణిపుర్‌ను బీజేపీ మంటల్లోకి నెట్టిందని, అక్కడి మైతీ, కుకీ తెగల మధ్య ఘర్షణలకు అధికార పార్టీనే కారణమని అన్నారు. తమిళనాడులోని కలచేల్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మణిపుర్ ప్రశాంతంగా ఉండే రాష్ట్రమని, అక్కడ మంటపెట్టారని, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ అక్కడ పౌరయుద్ధం జరుగుతూనే ఉందని అన్నారు. మణిపుర్‌లోని ట్రోంగ్లావోబి ఆవాంగ్ లీకై ప్రాంతలో ఈనెల 7న జరిగిన మిలిటెంట్ దాడిలో ఐదేళ్ల బాలుడు, 5 నెలల చిన్నారి మరణించడంతో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. జనం ఆగ్రహంతో ప్రధాన రోడ్లను దిగ్బంధించారు. పలుచోట్ల హింసకు దిగారు. భద్రతా బలగాలు టియర్ గ్యాస్, స్మోక్ బాంబులతో ఆందోళనకారులను చెదరగొట్టారు.

**మణిపుర్ తరహాలోనే..**

మణిపుర్ తరహాలోనే అన్ని రాష్ట్రాల్లో అధికారం గుప్పిట్లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాలన్నదే బీజేపీ ఉద్దేశమని రాహుల్ అన్నారు. తమిళనాడులోనూ ఇప్పుడు అన్నాడీఎంకేను కంట్రోల్‌లో పెట్టుకుని ఢిల్లీ నుంచి పాలించాల నుకుంటోందని ఆరోపించారు. 'ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ అధికారాన్ని చేజిక్కించుకోవడం, ఢిల్లీ నుంచి పాలించడం బీజేపీ పని. ఇదే విషయాన్ని తమిళ ప్రజలకు చెప్పే ధైర్యం వాళ్లకు లేదు. అందువల్లే ఒకప్పుడు ఎంతో పేరున్న పార్టీని తన కంట్రోల్‌లోకి తీసుకుంది' అని రాహుల్ వ్యాఖ్యానించారు. తమిళ నాడు ప్రగతిలో అన్నాడీఎంకే కీలకపాత్ర వహించిం దని, అయితే ఇప్పుడు అదంతా గతమని, ఆపార్టీలో ఇప్పుడు ఉన్నదంతా శూన్యమేనని అన్నారు. బీజేపీకి ఒక ఉపకరణంగా మాత్రమే అన్నాడీఎంకే మిగిలింద న్నారు. ఆ పార్టీ నాయకత్వం అవినీతి కారణంగానే బీజేపీకి లొంగిపోయిందని విమర్శించారు. ప్రతి రాష్ట్రానికి సొంత వాణి ఉండాలని, ప్రజలే రాష్ట్రాన్ని పాలించుకోవాలని, ఈ సంప్రదాయాలన్నింటికీ బీజేపీ వ్యతిరేకమని అన్నారు. తమిళనాడులో ప్రజాపాలన సాగాలన్నదే తమ అభిమతమని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుం డగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కాళేశ్వర దేవాలయ పునరాభివృద్ధికి అంకురార్పణ

## - రూ. 198 కోట్లతో పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

భూపాలపల్లి, ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి :

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో వెలసిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయ పునరాభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 198 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. అనంతరం కాళేశ్వరంలో నూతనంగా నిర్మించనున్న అత్యాధునిక బస్ స్టేషన్ భవనానికి కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాలను తీర్చిదిద్దడంతో పాటు, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ గడ్డం వంశీకృష్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం



రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వర క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేస్తామని, భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు

- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



రుద్రంగి, ఏప్రిల్ 21,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులతో అధ్యాపకులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ లు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. పాఠశాల చెర్మెన్ బాబు నంబీయర్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో విద్య ఎంతో కీలకమని, ఇక్కడ పొందిన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు వారి భవిష్యత్‌ను దిశానిర్దేశం చేస్తాయన్నా రు. అధ్యాపకులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లతికా, ఉపాధ్యాయులు, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అన్నప్రాసన



మెట్పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 20 ( ప్రజా కలం) పట్టణంలోని తొమ్మిదవ వార్డు అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ బొడ్ల వసుధ నగేష్ చిన్నారులకు అన్నప్రాసన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్డులోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రతిభ, టీచర్, అధికారులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో వివాహ వార్షికోత్సవం

- చలివేంద్రాన్ని ప్రారంభించిన గోడిసెల దంపతులు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం) వుయ్యాల సుకుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ గోడిసెల సృజన్ తేజ – రమ్య దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పట్టణంలోని సుమన్ రేడియం షాపు సమీపంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సృజన్ తేజ మాట్లాడుతూ, ఆడంబరాలకు పోకుండా ఆపదలో ఉన్నవారికి, బాటసారులకు సేవ చేయడమే నిజమైన వేడుక అని పేర్కొన్నారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక వ్యాపారులు పాల్గొని సృజన్ తేజ - రమ్య దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా, వారి సేవా గుణాన్ని అభినందించారు.

## ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు

ఎండపల్లి, ఏప్రిల్ 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో ఎండపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయంచు సదాశివ గుప్త ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల రమేష్ గుప్తా, సత్యనారాయణ, అర్ధవెల్లి శంకరయ్య, తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎండపల్లి మండల కేంద్రం లో పెద్దపల్లి తెలుగుదేశం హడహాక్ కమిటీ సభ్యులు పెసరు స్వామి ఆధ్వర్యం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఎండపల్లి హాస్టల్ లో విద్యార్థులకు అరటి పండ్ల పంపిణీ చేశారు



## గుల్లకోట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజిరెడ్డి కి శాలువాతో సన్మానం

ఎండపల్లి, ఏప్రిల్ 20 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో గుల్లకోట ప్రాథమిక పాఠశాల, ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తూ విద్యా రంగానికి చేసిన విశిష్ట సేవలు, పాఠశాల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనను గుర్తిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకొని ఎండపల్లి మండలాన్ని రాష్ట్రస్థాయికి తీసు కెళ్లిన శుభ సందర్భంగా మండల విద్యాశాఖ తరఫున, మండలం లో పనిచేస్తున్న ప్రాథమిక ప్రాథమి కోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షం లో చందూరి రాజిరెడ్డి ని ఘనంగా సత్కరించడం జరిగింది. మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ వీరి స్ఫూర్తిదా యకం ప్రేరణాత్మక ఉద్యోగ పయనం, ఇలానే కొనసాగాలని మును ముందు జాతీయ స్థాయి లో కూడా గుర్తింపు రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాజిరెడ్డి క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,



సమాజ భాగస్వామ్యం ను ప్రత్యేకంగా అభినందించారు. మండలం లోని ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ రాజిరెడ్డి ఉద్యోగ జీవితం ఆదర్శ ప్రాయంగా ముందు తరాలకు మార్గదర్శ నంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖ అధికారి సముద్రాల హరికృష్ణ, సన్మాన గ్రహీత చందూరి రాజిరెడ్డి, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి రాజారాణి, కిషోర్, సిహెచ్ శేఖర్, ఎస్ రవికుమార్, ఎం జ్యోతి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోరుట్ల గడి బురుజు స్థలాల వీఎల్‌టీ వెంటనే రద్దు చేయాలి

- అఖిలపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం) కోరుట్ల పట్టణంలోని గడి బురుజు స్థలాలపై వేసిన వి ఎల్ టి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రోజున పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టాలని అఖిలపక్ష, ప్రజాసంఘాల ఐక్యవేదిక పక్షాన తీర్మానించారు. సోమవారం సి. ప్రభాకర్ భవన్‌లో జరిగిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొని గడి బురుజుల భవిష్యత్తుపై చర్చించారు.సమావేశంలో ప్రధానంగా పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. గడి బురుజుల పరిధిలోని ఖాళీ భూములకు ఇచ్చిన వాకెంట్ ల్యాండ్ ట్యాక్స్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. గడి బురుజుల ఖాళీ స్థలాలను భూ అక్రమార్కుల నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ భూములను ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. కూరగాయల మార్కెట్, పార్కు వంటి ప్రజా అవసరాల కోసం వినియోగించడంతో పాటు, ఇప్పటికే ఉన్న మైసమ్మ తల్లి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే కోనేరును పునరుద్ధరించి, ఈ ప్రాంతంలోని పురాతన చారిత్రక కట్టడాలను సంరక్షించాలని తీర్మానించారు.ఈ నేపథ్యంలో నిర్వహించనున్న నిరసన దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సమావేశంను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్, ఎం డి ముజాహిద్, చింతా భూమేశ్వర్, ఎం డి ముజీబుర్ రెహమాన్, సుతారి రాములు, తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, కుంచెం శంకర్, శనిగారపు రాజేశ్, పోతని సత్యం, న్యాయవాది బర్ల సంతోశ్, గణేశ్, వికాస్, రమేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సామాగ్రి అందజేసిన ఇన్ఫినిటీ ఫీన్ కార్ప్ సంస్థ

గొల్లపల్లి ఏప్రిల్ 20 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఇన్ఫినిటీ ఫీన్ కార్ప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా అందులో పని చేసే నేరెళ్ళ తిరుపతి గౌడ్ 1,34000 వేల రూపాయల విలువ గల తాగునీరు శుద్ధి యంత్రం ల్యాబ్ కు సంబంధించిన సామాగ్రి, బీరువాలను పాఠశాలకు అందించారు. తిరుపత్ గౌడ్ తాను విద్యని అభ్యసించిన పాఠశాలకు సామాగ్రి అందించడానికి తనకి ఎంత అభిమానం ఉందో చాటి చెప్పాడు.తాను చదువుకున్న రోజుల్లో తాను అనుభవించిన కష్టాలు ఏ విద్యార్థి అనుభవించ కూడదనీ భావించి ఈ సంస్థ ద్వారా అందించామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పాఠశాల యాజమాన్యం నేరెళ్ల తిరుపతి గౌడ్ వారి సంస్థని అభినందించి కృతజ్ఞతలు తెలిపారురీ.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రాంరెడ్డి , ఏరియా మేనేజర్ నరేష్ , బ్రాంచ్ మేనేజర్ తిరుపతి , సర్పంచ్ జామలాకర్ , ఉప సర్పంచ్ స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ కమలాకర్ రావు, పంచాయతీ



కార్యదర్శి నక్క మహేష్,పాఠశాల ఉపాధ్యాయులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య :63

జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం)

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 63 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్





(రెవెన్యూ) బి.ఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహా రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఆర్వో

రుద్రంగి, ఏప్రిల్ 20, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కస్తూర్బాగాంధీ పాఠశాలను తహశీల్దార్ పుష్పలత సోమవారం తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను పాఠశాలలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని రిజిస్టర్ బుక్ ను పరిశీలించారు. అలాగే విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, తీసుకునే ఆహారం గురించి అరా తీశారు. ప్రతి రోజు విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. వంట గదిని మెను టేబుల్ ను పరిశీలించారు. వంట గదిని శుభ్రంగా చూసుకోవాలని, కూరగాయలు, కోడిగుడ్లు పడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సమయానికి విద్యార్థులకు ఆహారం అందించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మద్యాహ్న భోజనం చేశారు.

## ఆశీర్వాద సభకు జగిత్యాల బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు



రుద్రంగి, ఏప్రిల్ 20, (ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించనున్న "ప్రజా ఆశీర్వాద సభ"కు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సుదీర్ఘ విరామం తర్వాత కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొంటుండటంతో పార్టీ శ్రేణుల్లో పెద్ద ఎత్తున ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని, తిరిగి కేసీఆర్‌ను సీఎంను చేసేందుకు ఇక్కడి నుంచే కదం తొక్కుతామని, కేసీఆర్ వంటి సింహం బయటికి వస్తుందంటేనే గుంటనక్కల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని పేర్కొన్నారు. సభకు తరలిన వారిలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగరాం, పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ నాయకులు గంగం మహేష్, చెప్యాల గణేష్, మంచే రాజేశం, కంటే రెడ్డి మరియు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు.

## ధర్మారం మండల కేంద్రం లో సాయి శివ కార్ గ్యారేజ్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి

ఎండపల్లి, ధర్మారం ఏప్రిల్ 20 : (ప్రజాకలం ప్రతినిధి )



ధర్మపురి నియోజకవర్గ ధర్మారం మండల కేంద్రం లో సాయి శివ కార్ గారేజ్ ప్రారంభోత్సవం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ప్రదీప్ రెడ్డి, గొడిశెలపేట్ గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత-రాజేష్, పడకల్ సర్పంచ్ బెడ్డల ప్రవీణ్, ఎంజీఆర్ అభిమానులు, దిలీప్, రాకేష్, వెంకటేష్, పంజా సాయి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణ మహోత్సవం





మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం) మండలం లోని జగ్గాసాగర్ గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవా లయం 18వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు.ఆనంతరం యగ్నం నిర్వహించి అన్నప్రసాదల వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బొమ్మెన రఘుపతి ఆచారి, కోశాధికారి బెజ్జారపు వినోద్, ఉపాధ్యక్షులు పూసాల నాగభూషణ్, కార్యదర్శి పూసల రంజీత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా కలం

మంగళవారం, ఏప్రిల్ 21, 2026

# అదను చూసి దెబ్బకొట్టిన విపక్షాలు

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం సీట్ల పెంపు బిల్లు వీగిపోయింది. అయితే ఈ సూత్రం ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ మేధోమథనానికి దారితీసింది. బిల్లు చారిత్రాత్మకం.. దేశంలో ఉన్న మహిళలకు లభిస్తున్న గౌరవం.. ఇకపై వారు మరింత సాధికారత సాధించవచ్చు. చట్టసభల్లో మరింత సమున్నతంగా కొనసాగవచ్చు.. భారత మహిళలు మరింత అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నాం.. ఇదీ మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లోకి వచ్చే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ మహిళలను ఉద్దేశించి రాసిన లేఖ. ఈ బిల్లు చర్చకు వచ్చే ముందు పార్లమెంట్లో విస్తృత సమావేశం జరిగింది. అధికార పక్షం నుంచి మొదలు పెడితే ప్రతిపక్షం వరకు నాయకులు తమ తమ వాణి వినిపించారు.. దీంతో చట్టసభల్లో మహిళ బిల్లు నెగ్గుతుందని.. మహిళలకు రిజర్వేషన్ వర్తిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ చారిత్రాత్మకమైన బిల్లు వీగిపోయింది. విపక్షాల ఐక్యత ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం తలవంచింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. విపక్షాల ఐక్యత ముందు తలవంచక తప్పలేదుఈ బిల్లు ఆమోదానికి మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి. ఆ మెజారిటీని కూడగట్టడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైంది. దశాబ్దాలపాటు నెరవేరని కలగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు సహకారం కాలేదు.. శుక్రవారం పార్లమెంట్లో ఉత్కంఠ భరితమైన వాతావరణం మధ్య.. ఈ బిల్లుపై ఓటింగ్ నిర్వహించారు. సభకు మొత్తం 528 మంది హాజరయ్యారు. అనుకూలంగా 298 మంది మాత్రమే ఓటు వేశారు. మిగతా 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి నోచుకోవాలంటే కనీసం 352 మంది సభ్యులు ఆమోదం తెలపాలి. మ్యాజిక్ ఫిగర్ పొందడానికి 54 ఓట్లు అవసరం. అయితే వారంతా వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో బిల్లును తిరస్కరించామని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సభను మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు.మొదటినుంచి కూడా డీలిమిటేషన్ చేపట్టాలని నిబంధన పై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ అమలుకు ముందు దీనిని చేపట్టాలనే ప్రభుత్వ నిబంధన పై మండిపడుతున్నాయి.. "ఇప్పుడు మీరెందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదు? భవిష్యత్ కాలంలో నిర్వహించే డీలిమిటేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇది మహిళలకు గర్వభంగాన్ని కలిగించే అంశమని" విపక్షాలు కేంద్రంపై మండిపడుతున్నాయి. అంతేకాదు కీలకమైన ఓటింగ్ సమయంలో విపక్షాలు మొత్తం ఏకతాటిపైకి వచ్చాయి. అంతేకాదు, మిత్రపక్షాలను కూడా కేంద్రం ఒప్పించలేకపోవడం నరేంద్ర మోడీ వైఫల్యానికి నిదర్శనం అని విశ్లేషకులు అంటున్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన తర్వాత.. కేంద్రం వెంటనే అప్రమత్తమైంది. మహిళా రిజర్వేషన్లతో సంబంధం ఉన్న డీ లిమిటేషన్ బిల్లు 2026, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్టాల సవరణ బిల్లులు మొత్తం వెనక్కి తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి ప్రకటించడం విశేషం. వాస్తవానికి బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం ఒకరకంగా బలహీనతను నిరూపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.విపక్షాలు ఎన్నడూ లేనంతగా ఐక్యతను ప్రదర్శిస్తున్నాయి. దీనిని పసిగట్టడంలో అధికార పక్షం విఫలమైంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు అమలవుతాయా.. ఇంకా కొంతకాలం ఇలానే ఉంటుందా.. అనే సందిగ్ధం కొనసాగుతూనే ఉంది.కాకపోతే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు నోచుకోకపోవడంతో.. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా మహిళల ప్రభావం ఎన్నికల మీద పడుతుందని తెలుస్తోంది. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లును ఇప్పటితోనే కేంద్రం నిలిపి వేస్తుందా.. ఎన్నికలకు ముందు కొత్త సొంతం ముందుకు వస్తుందా.. విపక్షాల ఒత్తిడికి తలవంచుతుందా.. డీలిమిటేషన్ నిబంధన తొలగించి.. తాజాగా కొత్త బిల్లు ప్రవేశపెడుతుందా.. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం లభించాల్సి ఉంది.జనాభా ప్రాతిపదికన మాత్రమే పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం దారుణంగా పడిపోతుందన్న ఆందోళనలతో కేంద్రం ప్రతిపాదించిన ఈ ప్రోరాటా పద్ధతి ఏ మేరకు సమన్యాయం చేకూరుస్తుందనే దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. అమిత్ షా ప్రతిపాదించిన ఫార్ములాలోని ప్రధానాంశం ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలను కచ్చితంగా 50 శాతం మేర పెంచడం. దీనివల్ల రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న ప్రాతినిధ్య నిష్పత్తి ఏమాత్రం మారదు. ఉదాహరణకు, లోక్‌సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంది. అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లు 50 శాతం పెరిగినప్పుడు, మొత్తం సీట్ల సంఖ్య పెరిగినా దక్షిణాది రాష్ట్రాల వాటా అదే 24 శాతంగా కొనసాగుతుంది. తద్వారా జనాభా నియంత్రణ పాటించినందుకు ఏ రాష్ట్రమూ తన రాజకీయ బలాన్ని కోల్పోదని కేంద్రం భరోసా ఇస్తోంది. ఈ ప్రోరాటా పద్ధతి ఒక మధ్యేమార్గం . కేవలం 2021/2026 జనాభా లెక్కల ఆధారంగా సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరిగి, దక్షిణాది ప్రాబల్యం 18-20 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. కానీ, ఈ 50 శాతం పెంపుదల సూత్రం వల్ల ఉత్తరప్రదేశ్ లేదా బీహార్ వంటి రాష్ట్రాలకు అదనపు ప్రయోజనం కలగదు, అలాగే కేరళ లేదా తమిళనాడు వంటి రాష్ట్రాలకు నష్టం వాటిల్లదు. అంటే, పార్లమెంటులో ఒక బిల్లును ఆమోదించుకోవడానికి అవసరమైన ఓట్ల శాతంలో దక్షిణాది రాష్ట్రాల బలం యధాతథంగా ఉంటుంది.అయితే, ఇక్కడ ఒక చిన్న మెలిక ఉందని కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. శాతం పరంగా వాటా మారకపోయినా, సంఖ్యాపరంగా ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లు ఎక్కువగా ఉంటాయి. . 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన ఆధారంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కానుంది.ముందున్న రోజుల్లో డీలిమిటేషన్ అనేది కేవలం సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాకుండా, ఫెడరల్ స్ఫూర్తికి సంబంధించిన అంశంగా మారనుంది. జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సమాన ప్రాతినిధ్యం ఎలా కల్పిస్తారనేది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు. ఈ ప్రక్రియపై రాజకీయ ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ భవిష్యత్తు మరియు రాష్ట్రాల హక్కుల మధ్య సమతుల్యతను కాపాడటమే ఈ పునర్విభజన అసలు లక్ష్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అయితే, ఈ ప్రక్రియను రాజ్యాంగబద్ధంగా ఎలా అమలు చేస్తారు? ఆర్టికల్ 82ను ఎలా సవరిస్తారు? అనే సాంకేతిక అంశాలపై ప్రభుత్వం ఇచ్చే వివరణపైనే ఈ ఫార్ములా విజయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం, ప్రోరాటా పద్ధతి దక్షిణాది ప్రయోజనాలకు ఒక రక్షణ కవచంగా కనిపిస్తోంది.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వారం వెల్ఫేర్ వీక్ మొదటి రోజులో భాగంగా గొల్లపల్లి మండలంలోని మహాత్మ జ్యోతి పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతి బాపూలే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సక్రమంగా, సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ, కిచెన్ షెడ్ విధానాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే భోజనం నాణ్యంగా, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని అన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, బి సి సంక్షేమాధికారి సునీత, తహసీల్దార్, ఎంపిడివో, మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# రామగిరిఖిల్లాపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి

**చారిత్రాత్మక స్థలాలకు ఆదరణ కరువు - పెద్ద మంత్రి ఉన్నా..ఫలితం సున్నా -బీజేపీ రాష్ట్రనేత సురేష్ రెడ్డి**

**ప్రజల అభ్యర్థనలపై చిత్తశుద్ధి ఏది..! -పర్యాటకానికి రూ.2వందల కోట్లు కేటాయించిన కేంద్రం**

పెద్దపల్లి,20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రామగిరిఖిలా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి చొరవ చూపాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అదే సభలో పెద్దపల్లి జిల్లా రామగిరిఖిల్లా అభివృద్ధి కొరకు విస్పష్ట ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఆ ప్రకటనలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ స్వయాన శ్రీరామచంద్రుడు సీతాసమేతంగా ఇక్కడ నడయాడిన ఆనవాళ్ళు ఉన్నాయని, రాములవారు స్వయంభుగా ఇక్కడ వెలిశారనడానికి చారిత్రక ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రపంచ శాస్త్రవేత్తలను సైతం ఆశ్చర్యచకితులను చేసే వనమూలికలు ఈఖిల్లా సొంతమన్న ఆయన, పేరొందిన సైంటిస్టులు ఇక్కడికి వచ్చి వనమూలిక సేకరణ జరుపుతున్నారన్నారు.

**ప్రజల అభ్యర్థనలపై చిత్తశుద్ధి ఏది..?**

ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనీ ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లినా చిత్తశుద్ధి లేని కారణంగా తాము చేసిన అభ్యర్థనలను పట్టించుకున్న పాపాన ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని,జిల్లాకు ఒక పెద్ద మంత్రి నేత్రుత్వం వహిస్తున్నా ఫలితం మాత్రం శూన్యమని మండిపడ్డారు. పర్యాటక కేంద్రాలపట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి ఇది నిదర్శనమని,ఆధ్యాత్మిక స్థలాలు అభివృద్ధి చెందడం వారికి ఇష్టంలేదని విమర్శించారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి జరిగితే స్థానిక యువతకు ఉపాధి మార్గాలు కల్పించడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమాకూరుతుందని, జిల్లాపేరు దేశ విదేశాలకు విస్తరిస్తుందని తెలిపారు.



**పర్యాటకానికి కేంద్రం రూ. 2వందలకోట్లు**

రామగిరిఖిల్లా అనగానే శ్రావణమాసం గుర్తుకువస్తుందన్న సురేష్ రెడ్డి, ఆ కాలంలో పర్యాటకులతో ఖిల్లా సందడిగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రామగిరిఖిలా రాష్ట్రపరిధిలోని అంశమని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించి పర్యాటక శోభను పెంచాలన్నారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వానికి అప్పగించేలా లేఖ ఇస్తే, అక్కడి నుండే నిధులు తెప్పించి రామగిరికి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చేలా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్వదేశ్ దర్శన్,ప్రసాద్,భారత్ గౌరవ్ పేరుతో ఆలయాలు,పర్యాటక అభివృద్ధి కొరకు రూ. 2వందల కోట్లను తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ సర్కారు కేటాయించిందని సురేష్ రెడ్డి తెలిపారు. రామగిరిఖిలా అభివృద్ధి చెందితే జిల్లాకు అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

45 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా ఐటీఐ పునరుద్ధరణ పనులను,మార్కెట్ యార్డ్‌లో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి కావాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఐటీఐ మరియు ఇండోర్ స్టేడియం పనులను వచ్చే 45 రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల అమలులో సమన్వయం పాటిస్తూ, అవసరమైన వనరులు సమయానికి అందుబాటులో ఉంచాలని,ఎటువంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు,ఇంజనీరింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.

# మైనారిటీల సాధికారతకు 'వెల్ఫేర్ వీక్' తోడ్పాటు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ కుమార్ నాయుడు**

పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీల సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ కుమార్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు,క్రైస్తవ పాస్టర్లు,ఫాదర్లు పాల్గొన్నారు. వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ సనా ఫారూక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముషారఫ్,పాస్టర్స్ అధ్యక్షుడు డేవిడ్, అశోక్,రాజు తదితరులు హాజరయ్యారు. సమావేశంలో మైనారిటీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు,వాటి విస్తరణ,లబ్ధిదారులకు చేరవేతపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ వీక్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఏప్రిల్ 20న ప్రజా ప్రతినిధులు,కమ్యూనిటీ పెద్దల సమక్షంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, ఏప్రిల్ 21న లబ్ధిదారులతో సమావేశాలు,మైనారిటీ మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ చేపడతారు. ఏప్రిల్ 22న యువతకు నైపుణ్యాభివృద్ధి,కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు టీజీఎంఆర్ సంస్థల్లో మరమ్మతుల గుర్తింపు చేపడతారు. ఏప్రిల్ 23న పేరెంట్-టీచర్ సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన




సహకారం అందిస్తారు. ఏప్రిల్ 24న ముస్లిం ఫకీర్, తుర్కా కాషా కమ్యూనిటీ సభ్యులతో సమావేశాలు,చర్చిల నిర్మాణాల పరిశీలన,ఉపాధ్యాయులకు సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న అర్హులైన మైనారిటీ మహిళలు, విధవలు,అనాథలతో సమావేశాలు నిర్వహించి ఆర్థిక సహాయం విస్తరణ,చర్చిలలో మరమ్మతులు,క్రీడా శిబిరాల ప్రారంభం చేపడతారు. ఏప్రిల్ 26న ర్యాలీలు,ఫోటో ప్రదర్శనలు నిర్వహించడం,ఎంపీడీవోలను సందర్శించి లబ్ధిదారుల ధృవీకరణ వేగవంతం చేయడం,టీజీఎంఆర్ సంస్థల్లో ఖాళీల భర్తీకి బడి బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని,ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సూచించారు.

# బాధితులకు సత్వర న్యాయం

**- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**- గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం) ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆరుగురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# సెన్సెస్ శిక్షణ సమయాన్ని మార్చాలి

**- .టిఎస్ యుటిఎఫ్**



జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం)

అధిక వేడిమి దృష్ట్యా సెన్సెస్ ట్రైనింగ్ క్లాసుల సమయాన్ని సవరించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తీరుకోవెలశ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్‌లు కోరారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉన్న సమయాన్ని ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించాలని ఈ మేరకు సెన్సస్ డైరెక్టర్ భారతి హొలికేరి కి టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వంతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. డైరెక్టర్ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ల కు పంపిస్తామని, వారే స్థానికంగా నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారని తెలిపారు.

# డయాలసిస్ బాధితుడికి శివ సాయి సొసైటీ ఆర్థిక చేయూత

**- నగదు అందజేసిన కౌన్సిలర్ ములుగూరి కమల్**



పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పట్టణంలోని శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ తన సామాజిక బాధ్యతను చాటుకుంది. సంస్థ చైర్మన్ జామల మల్లారెడ్డి ఆదేశాల మేరకు,డైరెక్టర్ శివ సాయి కమల నేతృత్వంలో ఒక డయాలసిస్ బాధితునికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నగదును సోమవారం పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ ములుగూరి కమల్ బాధితునికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ తమ లాభాల నుంచి కష్టాల్లో ఉన్న బాధితులకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. చైర్మన్ మల్లారెడ్డి,డైరెక్టర్ కమల పెద్దపల్లి ప్రాంతంలో ప్రత్యేక చొరవ తీసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వారి సంస్థ ఉన్నతికి నిదర్శనమని పేర్కొన్నారు. సంస్థ పురోభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా,ఇతర బ్రాంచ్‌ల మాదిరిగానే పెద్దపల్లిలో కూడా మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాల యూనిఫాంల తయారీ బాధ్యతను వీరికి అప్పగించేలా మున్సిపల్ చైర్మన్,కమిషనర్‌తో మాట్లాడి మహిళలకు ఆర్థిక చేయూత అందేలా కృషి చేస్తానని కౌన్సిలర్ ములుగూరి కమల్ స్పష్టం చేశారు.

# అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అట్టహాసంగా జరిగాయి. టిడిపి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి ఆదేశానుసారం జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను పండుగలా నిర్వహించారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల మురళి,ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు అక్కపాక చందర్,వడ్డేపల్లి ఎల్లేష్‌లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ దార్శనిక నేత చంద్రబాబు నాయుడు అని,ఆయన సుదీర్ఘ రాజకీయ అనుభవం రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ జిల్లా కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు,చంద్రబాబు అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రిక అందజేత

**- ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యం లో మద్దుల గోపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత**



ఎండపల్లి, ఏప్రిల్ 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో మంగళవారం రోజున శ్రీ పార్వతి సమేత కోటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం సంద ర్భంగా కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎండపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు ఇట్టి కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా వన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమం లో రాజారాంపల్లి గ్రామ సర్పంచు సంఘ రమేష్ యాదవ్, కొత్తపేట గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, గొడిశెల పేట గ్రామ సర్పంచు కందికట్ల అమృత–రాజేష్, పడకల్ సర్పంచు బెడ్డల ప్రవీణ్, మాజీ సర్పంచు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, పొడేటి సతీష్ గౌడ్, సోమిశెట్టి రమేష్, గాజుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదల లక్ష్యంగా విద్య బోధన సాగాలి

**- "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా కొనసాగించాలి**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





నిర్మల్ ఏప్రిల్ 20 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాలు పెరిగేలా విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక" సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా, సారంగాపూర్ మండలంలోని స్వర్ణ గ్రామంలో గల ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. స్టోర్ రూమ్ తనిఖీ చేశారు. ఫుడ్ కమిటీ లో సభ్యులుగా ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అందిస్తున్న భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల ముడిసరుకుల గడువు వివరాలు పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆహార పదార్థాల గడువు తేదీ రిజిస్టర్లలో తప్పనిసరి నమోదు చేసి, ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ ఉండాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న విద్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితో పాఠాలు చదివిపించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విషయంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. "ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక" లో భాగంగా వసతి గృహాల్లో సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా చేపట్టాలని వివరించారు. అవసరమైన చిన్న చిన్న రిపేర్లకు సంబంధించిన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారురాలు సుల్తానా కు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నందున లబ్ధిదారు కుటుంబ సభ్యులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇందిరమ్మ ఇంటిని కట్టించినందుకు ప్రభుత్వానికి లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు. తన సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిటిడిఓ అంబాజీ, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత రావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, గ్రామ సర్పంచ్ మల్లేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదు:**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి సంక్షేమ వసతి గృహాల్లో నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే–2026 కు సంబంధించి వారోత్సవాల గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కే.రాజమ్మ 69/ఈ సర్వే నెంబర్లు గల 26 గంటల భూమి ఉందని, తన భూమిని తప్పుడు కాగితాలతో అమ్మినట్లు కాగితాలు చూపించి పట్టా చేయించుకోవాలని చూస్తున్నారని తన సంతకాలు ఫోర్జరీ చేశారని,తన పట్టా ఎవరి పేరు మీద చేయవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన ఏ.భూమయ్య తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని,ఇంటి నిర్మాణానికి 10 నుంచి 12 లక్షలు ఖర్చు అవుతుందని, అదనంగా డబ్బులు పెట్టే కట్టుకుని స్తోమత తనకు లేదని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలతో రేకుల షెడ్డు నిర్మాణం కోసం వెసులుబాటు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎస్.మదన్ మోహన్ తనకు ఆరు సంవత్సరాల క్రితం రైలు ప్రమాదంలో ఒక కాలు పోయిందని,తనకు ఇంతవరకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కాలేదని,తనకు దివ్యంగుల పెన్షన్,అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు యూరియా కొరత ఉండొద్దు

**- వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్**



రామగుండం,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ సూచించారు.సోమవారం రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్‌లో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి యూరియా ఉత్పత్తి,సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ తెలంగాణకు యూరియా ప్రధాన సరఫరాదారుగా ఉన్న ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ నుండి ఖరీఫ్ సీజన్‌లో ఎలాంటి ఆలస్యం లేకుండా ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.రైతులకు సమయానికి ఎరువులు అందడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి,నిల్వలు,సరఫరాలో సమన్వయం పాటించాలని సూచించారు.రైతుల ప్రయోజనాల కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎరువుల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి ప్లాంట్‌ను సందర్శించి, యూరియా ఉత్పత్తి ప్రక్రియను ఫీల్డ్ స్థాయిలో పరిశీలించారు. ఉత్పత్తి సామర్థ్యం,యంత్రాల పనితీరు,నిల్వలు వంటి అంశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో ప్లాంట్ యూనిట్ హెడ్ జిందాల్,ప్రొడక్షన్ హెడ్ సహా,టెక్నికల్ సర్వీసెస్ హెడ్ డి.సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుని ఆశయాలతోనే సమాజంలో సమానత్వం

**అదనపు కలెక్టర్ డి.వేణు - ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు**



పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

బసవేశ్వర ఆశయాలను,ఆలోచనలను మనమందరం ఆచరిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజంలో ఉన్న కుల వ్యవస్థ,అసమానతలు తొలగించేందుకు కృషి చేసిన గొప్ప సంస్కర్త అని తెలిపారు.కాయకవే కైలాసం అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని,శ్రమకు గౌరవం ఇవ్వాలని బోధించారని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం,న్యాయం స్థాపన కోసం బసవేశ్వరుడు అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే వేదిక కల్పించారని తెలిపారు.మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేయడంతో పాటు,విద్య,ఆధ్యాత్మికత ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారని చెప్పారు.

సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే బసవేశ్వరుని ఆలోచనలు ఎంతో అవసరమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్,బీసీ అభివృద్ధి శాఖ అధికారులు,సిబ్బంది,ఇతర జిల్లా అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**



ఖమ్మం, ఏప్రిల్ 20(ప్రజా కలం న్యూస్ ) ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించా లని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రాయల గోవింద రావు పీఎం ఉపాధి కల్పన పథకం క్రింద ఈడిపి ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడం ఆన్లైన్ పోర్టల్ లోపల లోన్ ప్రాసెస్ ఆలస్యం అవుతున్న విషయం గురించి ఫిర్యాదు అందించగా కే.వి.ఐ.బి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం చిన్న గోపతీ గ్రామానికి చెందిన జి. ప్రసాద్ రావు తనకు సర్వే నెంబర్ 131 లో 39 గుంటల భూమి ఉందని, 19.5 గుంటల భూమి పట్టా పాస్ పుస్తకం ఉందని, మిగిలిన 19.5 గుంటల భూమి పట్టా పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన ఎస్కే హుస్సేన్ తనకు 4 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చిందని , తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక స్పృహకు నిలువుటద్దం నర్సయ్య కవితలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి,ఏప్రిల్ 20:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రముఖ రచయిత,వ్యాఖ్యాత తూము నర్సయ్య సాహితీ కృషికి గాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.సోమవారం నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్యను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ,తన వాక్చాతుర్యంతో అతిథులను,ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారని కలెక్టర్ కొనియాడారు. నర్సయ్య రాసిన కవితలు సామాజిక స్పృహను,మానవ విలువలను,ప్రకృతి సౌందర్యాన్ని,ప్రేమానురాగాలను ప్రతిబింబిస్తున్నాయని, క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం నర్సయ్య ప్రత్యేకత అని,వారి కవితలు పాఠకులను ఆలోచింపజేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య కు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ,భవిష్యత్తులో ఆయన మరిన్ని కవితా సంపుటాలను వెలువరించాలని,సాహితీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## కలెక్టరేట్లో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు



నిర్మల్ ఏప్రిల్ 20 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బసవేశ్వర చిత్రపటానికి అదనపు కలెక్టర్ లు, అధికారులతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి, సమానత్వాన్ని సాధించేందుకు బసవేశ్వర మహారాజ్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. మహిళల హక్కుల కోసం, మహిళ వివక్షత నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బసవేశ్వర మహారాజ్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వర మహారాజ్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, పలువురు సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందించిన మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు..



తల్లాడ ఏప్రిల్ 20 (ప్రజా కలం న్యూస్ ): ఖమ్మం జిల్లా కల్లూరులోని వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉన్న గోశాలకు తల్లాడ మండలం నూతనకల్లు గ్రామ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు పశుగ్రాసాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. సోమవారం సుమారు 100 కట్టల పశుగ్రాసాన్ని ట్రాక్టర్ ద్వారా ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గతంలో గోశాలకు ఉచితంగా పశు గ్రాసాన్ని అందించారని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని తాను కూడా కల్లూరు దేవాలయంలో గోశాలకు ఉచితంగా ఒక ట్రాక్టర్ పశుగ్రాసాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. తన వ్యవసాయ పొలంలో ఉన్న పశుగ్రాసాన్ని గోశాలకు అందించాలనే ఉద్దేశంతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

## రానున్నవి రైతన్నకు పండుగ రోజులు

**- రైతు భరోసా రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు**



ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

వర్ధన్నపేట నియోజకవర్గంలో రైతాంగానికి శుభవార్త అందింది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన 99 రోజుల ప్రజా పాలన – ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో రైతు ఉత్సవాలను టీవీ ద్వారా వీక్షిస్తూ స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం రెండో విడతలో భాగంగా 1 నుంచి 5 ఎకరాల లోపు భూమి కలిగిన సుమారు 45.11 లక్షల మంది రైతులకు రూ. 5,653 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నట్లు తెలిపారు. గత నెల 23న తొలి విడతలో ఎకరం లోపు భూమి కలిగిన 68 లక్షల మంది రైతులకు రూ. 3,590 కోట్లు జమ చేసిన విషయం గుర్తుచేశారు.రెండు విడతల ద్వారా భారీ నిధులను విడుదల చేసి రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పించిన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రైతన్నకు నిజంగా పండుగ వాతావరణం నెలకొన్నదని నాయకులు తెలిపారు.

## సీఆర్పీ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నిర్మల్, ఏప్రిల్ 20(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):
ముధోల్ మండలం బోరేగాం గ్రామానికి చెందిన భూమన్న విద్యాశాఖలో సిఆర్పిగా విధులు నిర్వహిస్తూ ఇటీవలే మృతి చెందారు. సోమవారం బాసర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో సేకరించిన రూ. 84 వేల ఎఫ్డి పత్రాన్ని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమవంతుగా రూ. 15000వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో బాసర మండల విద్యాధికారి జి. మైసాజి, ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు శ్రీరాములు, నరేందర్ రావు, రవీందర్, గంగా కిషన్, గోవిందరాజులు, భాస్కర్ రెడ్డి, సిఆర్పి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిస్కవరీ డ్రీమ్స్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుక




తానూర్, ఏప్రిల్ 20 (ప్రజా కలం):
మండల కేంద్రంలోని డిస్కవరీ డ్రీమ్స్ పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ వేడుక ఎంతో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు, పాఠశాల ప్రిన్సిపల్ వి. పెంటాజీ మరియు కరస్పాండెంట్ బి. రాజు ఈ వేడుకను పర్యవేక్షించి, విద్యార్థులను అభినందించారు, విద్యా ప్రస్థానంలో ఇది ఒక మరువలేని మైలురాయి.

## తెలంగాణ అస్థిత్వాన్ని అవహేళన చేస్తే సహించేది లేదు

**- టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్**

మల్హర్,ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి...
బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని, అవి తెలంగాణ సమాజాన్ని కించపరిచేలా ఉన్నాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ .. వేలాది మంది అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పోరాట ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంపై అవగాహన లేకుండా మాట్లాడటం తేజస్వి సూర్య అజ్ఞానానికి నిదర్శనమని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును అవహేళన చేస్తూ మాట్లాడటం అంటే ఈ గడ్డ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆయన ధ్వజమెత్తారు."తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ఏర్పాటునే తప్పుబట్టడం బీజేపీ ద్వంద్వ నీతికి నిదర్శనం. ఇలాంటి వ్యాఖ్యలను తెలంగాణ ఉద్యమకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరు" అని ప్రభాకర్ హెచ్చరించారు. తక్షణమే తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు జిల్లా అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, బూడిద సతీష్, అవిర్నేని పురుషోత్తం రావు, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోట నవీన్, తోకల గట్టయ్య, ఆకుల సదానందంతో పాటు పలువురు మహిళా ఉద్యమ నాయకురాళ్లు పాల్గొన్నారు.




## డిసిసిబి బ్యాంకు ను ప్రారంభించిన హనుమకొండ కలెక్టర్

హనుమకొండ ఏప్రిల్ 20 ప్రజా కలం ప్రతినిధి : హసన్‌పర్తి మండలంలో సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి,స్థానిక శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆ దిశగా డీసీసీ బ్యాంక్ రైతులకు ఆర్థికంగా తోడ్పడుతూ కీలక పాత్ర పోషిస్తున్నదని అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు రూ. 727 కోట్ల వ్యవసాయ రుణాలు, అలాగే ఇతర విభాగాల ద్వారా రూ. 2. 8 కోట్ల పంట రుణాలు అందించినట్లు ఆవె పేర్కొన్నారు. ఈ రుణాల లక్ష్యాలను మరింత పెంచాల్సిన అవసరం ఉందని, రైతులు వ్యవసాయ పరికరాల కొనుగోలు వంటి అవసరాలకు కూడా రుణాలను వినియోగించుకోవాలని సూచించారు.స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన పెరుగుతోందని తెలిపారు. వ్యవసాయ భూముల తనఖా ఆధారంగా విద్యార్థులకు రూ. 50 లక్షల వరకు విద్యా రుణాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే బంగారు ఆభరణాలపై రూ. 541 కోట్ల రుణాలు మంజూరు చేయడం బ్యాంక్‌పై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. హసన్‌పర్తి శాఖలో త్వరలో మల్టీ సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించి రైతులకు మరింత అవగాహన కల్పించే చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంక్ ముందంజలో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి,డీసీసీ బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్,జగన్ మోహన్ రావు,వెంకటరామిరెడ్డి, నాబార్డ్ డీడీఎం చైతన్య రవి, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాజారాంపల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర దేవాలయం నకు శంకుస్థాపన

**- దేవాలయం నకు భూమి ఇచ్చిన భూదాత ఎలేటి సరిత-చంద్రారెడ్డి**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి**

ఎండపల్లి, ఏప్రిల్ 20 : ( ప్రజా కలం ప్రతినిధి )
జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో శ్రీ రాజరాజేశ్వర దేవాలయం నకు భూమి ఇచ్చిన భూదాత, ఏలేటి సరిత-చంద్రారెడ్డి చైర్మన్ గా ఎలేటి చంద్రారెడ్డి సభ్యులు ఎల్లేటి శైలేందర్ రెడ్డి, సంఘ రమేష్ యాదవ్, పోడేటి సతీష్ గౌడ్, జక్కుల సమ్మయ్య, గాజుల లక్ష్మణ్, సోమిశెట్టి రమేష్, ఆధ్వర్యం లో దేవాలయ పనులు ముందుకు తీసుకువెళ్తామని ఎల్లేటి చంద్ర రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమం నకు వేద పండితులచే స్వస్తి చంద్రమానే శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ తదియ సోమవారం రోజున 10:43 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ మున శ్రీ రాజరాజేశ్వర దేవా లయం లో మరకత శివలింగం నకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎండపల్లి మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి హాజరయ్యారు, ఏలేటి వంశీయు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలేటి చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇట్టి దేవాలయంనకు రిజిస్ట్రేషన్ చేస్తూ ట్రస్ట్ ఆధ్వర్యం లో దేవాలయం పనులు నడిపి స్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజారాంపల్లి గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కోటిలింగాల ఆలయ చైర్మన్ పూదరి రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు జీరెడ్డి మహేందర్ రెడ్డి, కందికట్ల అమృత-రాజేష్, బెడ్డల ప్రవీణ్, ఏలేటి సత్యనారాయణ రెడ్డి, ఎలేటి శైలేందర్ రెడ్డి, విజయ్ మోహన్ రెడ్డి, వన్నెల అంజిరెడ్డి, ఆలయానికి గ్రానైట్ దాత రాష్ట్ర బీజేపి కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, భాస్కర్, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, గాజుల మల్లేశం, సింహాచలం జగన్, సంజీవరెడ్డి, గాజుల విజయ్, గోపినవేణి గంగా చలం, సంతోష్,బంద్ర గంగాధర్, ఓదెలు, మహిళలు, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఈదులవాడ వినయ్ శర్మ పాల్గొన్నట్లు భూదాత, ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి తెలిపారు.




### మెట్‌పల్లి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో

## చైర్మన్ 'అతి' జోక్యం

**- నిబంధనలు తుంగలో తొక్కి కో ఆప్షన్ ఎన్నికకు నోటీసుల జారీ..!**




మెట్‌పల్లి మున్సిపల్



పురపాలక సంఘ కార్యాలయము - మెట్‌పల్లి,
జిల్లా: జగిత్యాల.

ప్రత్యేక సమావేశము ఏజెండా

తేది: 20-04-2026

తేది: 23-04-2026 గురువారం రోజున ఉదయం 10.30 ని॥లకు కౌన్సిల్ యొక్క కో-ఆప్షన్ సభ్యులఎన్నిక ప్రత్యేక సమావేశము జరుపుటకుగాను నిర్ణయించనైనది. సదరు సమావేశము పురపాలక సంఘ సమావేశము హాలులో జరుగును.

కావున గౌరవ సభ్యులు అందరు సదరు సమావేశమునకు సకాలములో హాజరగుటకు కోరనైనది. మరియు దీనితో పాటు కో-ఆప్షన్ సభ్యుల జాబితా ప్రతి జతపరచనైనది.

చైర్‌పర్సన్,
పురపాలక సంఘం,మెట్‌పల్లి.

కమిషనర్ కు బదులు చైర్మన్ సంతకంతో నోటీస్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం) మున్సిపాలిటీలో ప్రజాస్వామ్య విలువల కంటే వ్యక్తిగత పెత్తనమే ఎక్కువగా సాగుతోందా? అధికారుల అధికారాలను ప్రజాప్రతినిధులు హైజాక్ చేస్తున్నారా? అంటే అవుననే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తాజాగా మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం జారీ చేసిన నోటీసులు ఇప్పుడు పట్టణంలో రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. అధికారుల కుర్చీల్లో తామే కూర్చోవాలనే ధోరణి మున్సిపల్ పాలనను అభాసుపాలు చేస్తోంది.తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం, కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంబంధించి సమావేశ తేదీ, సమయం మరియు వేదికను ఖరారు చేస్తూ నోటీసు జారీ చేసే అధికారం కేవలం మున్సిపల్ కమిషనర్‌కు మాత్రమే ఉంటుంది. కానీ, మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఇందుకు విరుద్ధంగా కమిషనర్ అధికారాలను చైర్మన్ తన చేతుల్లోకి తీసుకున్నారు. కమిషనర్ సంతకం ఉండాల్సిన నోటీసులపై స్వయంగా చైర్మన్ సంతకం చేసి కౌన్సిలర్లకు పంపడం పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.మున్సిపల్ పరిపాలనలో చైర్మన్ ప్రతి చిన్న విషయంలోనూ తలదూరుస్తున్నారని, అధికారులను కేవలం నామమాత్రపు వ్యక్తులుగా మారుస్తున్నారని ఇప్పటికే ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. తాజాగా వెలుగు చూసిన ఈ నోటీసుల ఉదంతం ఆ ఆరోపణలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. పరిపాలనా వ్యవహారాలపై పట్టు కోసమో లేదా రాజకీయ ఆధిపత్యం కోసమో చట్టాన్ని చుట్టచుట్టేయడంపై ప్రజలు మండిపడుతున్నారు.చట్టబద్ధంగా జారీ కావాల్సిన నోటీసుల విషయంలో జరిగిన ఈ 'సాంకేతిక లోపం' కారణంగా కో-ఆప్షన్ ఎన్నిక ప్రక్రియ మొత్తం వివాదంలో చిక్కుకునే అవకాశం ఉంది.

ప్రొసీజర్ ఇర్రెగ్యులారిటీ కింద ఈ ఎన్నికను ఎవరైనా కోర్టులో సవాలు చేయవచ్చు.ఉన్నతాధికారులు లేదా న్యాయస్థానం జోక్యం చేసుకుంటే, నిబంధనల ప్రకారం లేని నోటీసుల ఆధారంగా జరిగిన ఎన్నిక చెల్లకుండా పోతుంది.పారదర్శకంగా, చట్టబద్ధంగా సాగాల్సిన ఎన్నిక ప్రక్రియలో ఇలాంటి అతిక్రమణలు జరగడం మున్సిపల్ యంత్రాంగం వైఫల్యంగా కనిపిస్తోంది. ఇది మున్సిపల్ కార్యాలయమా లేక ప్రైవేట్ కార్యాలయమా అని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ స్పందించి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో జరుగుతున్న ఈ పెత్తనాన్ని అరికట్టి, చట్టప్రకారం ఎన్నిక నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన

## తెలంగాణ ఉద్యమకారులకు కృతజ్ఞతలు

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ. కృష్ణారావు**

ఖమ్మం ఏప్రిల్ 20( ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం పిలుపుమేరకు ఖమ్మం జిల్లా నుండి వెళ్లి సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉద్యమకారునికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలను తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ.కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య తెలిపారు .

**కల్వకుంట్ల కవిత కు ప్రత్యేక కృతజ్ఞతలు**

సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారును హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేసి మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ లో ఉంచారని తెలుసుకొని పరామర్శించడనికి వచ్చిన శ్రీమతి కల్వకుంట్ల కవిత కు తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ. కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో ప్రజా ప్రతినిధులను అడుగు అడుగున నిలదీయావలసి వస్తుందని హెచ్చరించారు . ముందు ముందు ఇలాగే ఉద్యమకారులు సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బచ్చల పద్మాచారి , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , గొట్టిపర్తి శ్రీనివాస్ , మల్లెబోయిన వెంకయ్య , బొమ్మ పరశురామ్ తదితరులు పాల్గొన్నారు .



## రైతుల పంటను తక్షణమే కొనుగోళ్లు చేపట్టాలి



నిర్మల్ ఏప్రిల్ 20 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని కొనుగోలు ప్రారంభించాక సౌకర్యాల లేమి పేరుతో కొనుగోలు ఎందుకు ఆపుతున్నరంటు అధికారుల తీరుపై ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా, రైతుల పలు సమస్యలు విన్నవించడంతో అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ట్రాన్స్ పోర్ట్ ప్రాబ్లమ్ ఉందని, సంచులు లేవని జాప్యం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గతంలో 10 సంవత్సరాల పాలనలో కొనుగోలు కేంద్రాల ద్వారా అనేక దోపిడీ జరిగిందని, రైస్ మిల్లర్లు దోచుకున్నారని, ఇక కోత పేరుతో వేధిస్తే ఊరుకునేదే లేదని, రైస్ మిల్లర్ల నాటకాలు ఇక చెల్లవన్నారు.

### కూసుమంచి లో టీడీపీ ఆధ్వర్యంలో

## చంద్రబాబు పుట్టినరోజు వేడుక

పాలేరు ఏప్రిల్ 20( ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం కేంద్రంలోని సోమవారం ఆంధ్రప్రదేశ్: తెలుగుదేశం పార్టీ (టీడీపీ ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి వైనామ్‌ను అభినందించారు.



తేజవత్ శ్రీను, ఉబ్బేపల్లి అశోక్ లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇంటూరి నాగరాజు (డాక్టర్), కర్ల రామారావు, దుంపల జగన్, గోపె వెంకన్న, గొవింద ఎల్లయ్య, పి. పిట్టయ్య, సోమనబోయిన వెంకన్న, అడెపు శివ, ఉప్పల ఉదయ్, యడవెల్లి వీరన్న, స్వామి, బి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఫోటోలు, పోస్టర్లతో అలంకరించిన మేడలో పార్టలు, స్లోగన్‌లు ఘనంగా ఉంచారు.
టీడీపీ నాయకులు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఆయన పుట్టినరోజు సందర్భంగా అందరూ ఆశీర్వాదాలు తెలిపారని చెప్పారు. కార్యక్రమం సక్సెస్‌ఫుల్‌గా ముగిసిన తర్వాత అభిమానులు సంతోషంగా చర్చించుకున్నారు.

### మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను

## ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

**- బిసి అభివృద్ధి అధికారి జ్యోతి**



ఖమ్మం ఏప్రిల్ 20( ప్రజా కలం న్యూస్ )
మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.జ్యోతి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహాత్మా శ్రీ బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులతో కలిసి పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జీవీ కృష్ణారావు, ఎం.నందిని, ఆర్.భాగ్యమ్మ, బి.నరేష్ కుమార్, బి.భార్గవ్, ఆర్. భరణి, రాజేంద్ర ప్రసాద్, కె.కోటేశ్వరరావు, జికెవి బలరాంశ్రీ, బి.సాయి విజయ్, బీసీ కుల సంఘ నాయకులు మహాత్మ శ్రీ బసవేశ్వర విశిష్టతను, వారి జీవిత ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## తాడిచెర్లలో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

**- వార్డు సభ్యురాలు నారమల్ల రాజేశ్వరి ఔదార్యం**

మల్హర్, ఏప్రిల్ 20 ప్రజాకలం ప్రతినిధి...మల్హర్ రావు మండల పరిధిలోని తాడిచెర్ల గ్రామంలో ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు ఉపశమనం కలిగించేందుకు 14వ వార్డు సభ్యురాలు నారమల్ల రాజేశ్వరి పోచయ్య సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశానికి స్వయంగా వెళ్లిన ఆమె, కూలీలందరికీ మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ.. పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల కూలీలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పని ప్రదేశాల్లో కూలీల సౌకర్యార్థం నీడ, తాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి మజ్జిగ పంపిణీ చేసిన వార్డు సభ్యురాలికి ఉపాధి కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, కూలీలు పాల్గొన్నారు.



## విద్యార్థినిలను అభినందించిన తహశీల్దార్



( వరంగల్/ పర్వతగిరి) ఏప్రిల్ 20, ప్రజాకలం ప్రతినిధి.పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లో ఇంటర్మీడియట్ ఎంఎల్ టి ( మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) గ్రూప్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలను పర్వతగిరి మండల తహశీల్దార్ టి. వెంకటస్వామి అభినందించారు. సోమవారం కస్తూర్బా గాంధీ పాఠశాల/కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చెన్నూరి వైష్ణవి 481/500 మార్కులు, కల్పన 481/500, చిర్ర లాస్య 462/500 మార్కులు సాధించారు. విద్యార్థినులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రారంభమైన మొదటి సంవత్సరం లో 88 శాతం ఉత్తీర్ణతను సాధించినందుకు గాను కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా నీ, బోధన సిబ్బంది గుగులోత్ పద్మ, బత్తుల పద్మావతి లను అభినందించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా మాట్లాడుతూ తమ కళాశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించబడుతుందని వచ్చే విద్యాసంవత్సరం తమ కళాశాలలో ఏం ఎల్ టి గ్రూప్ లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. వచ్చే విద్యాసంవత్సరానికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించడానికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తామని అన్నారు.

## వడ్లకొండవాసి వల్లం దాసు పెద్ద రంగయ్యకు దళిత రత్న అవార్డు

( వరంగల్/ పర్వతగిరి )ఏప్రిల్ 20, ప్రజాకలం ప్రతినిధి.వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాసు పెద్ద రంగయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళిత రత్న అవార్డును ప్రదానం చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందజేశారు. కరోనా కాలంలో చేసిన సేవలు, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర, క్రీడారంగంలో వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయిలో సాధించిన విజయాలు, దళితులు క్రీడల్లో రాణించడానికి చేస్తున్న సేవలు, ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని ప్రదానం చేసింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, రాష్ట్ర ఉత్సవ కమిటీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పెద్ద రంగయ్య అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద రంగయ్య మాట్లాడుతూ, తనపై మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో షెడ్యూల్డ్ కులాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సేవా కార్యక్రమాలను మరింత ఉత్సాహంతో కొనసాగిస్తానని తెలిపారు. తనకు ఈ గౌరవం అందించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి, రాష్ట్ర ఉత్సవ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-చైర్మన్ డి. సుదర్శన్ బాబు, వైస్ చైర్మన్ కనకరాజు, డాక్టర్ మహేందర్, డాక్టర్ జన్ను బిక్షపతి, ఇటుక రాజు, డాక్టర్ శ్రీనివాస్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ధరూర్ లో మాజీ మంత్రి సబిత పర్యటన

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్

వికారాబాద్ : వికారాబాద్ జిల్లా ధరూర్ మండలంలోని నాగసన్పల్లి, తరిగోపుల, అల్లిపూర్ గ్రామాల్లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా జొన్న, మొక్కజొన్న పంట రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు తగిన మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి ఎరువులు అందించేవారని, ప్రస్తుతం రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆమె ఆరోపించారు. నెల క్రితమే జిల్లా కలెక్టర్కు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. ఇప్పటివరకు రైతులు కేవలం 20 శాతం పంటను మాత్రమే అమ్మేందుకు సిద్ధంగా ఉంచారని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మిగతా పంట పొలాల్లోనే ఉండిపోయిందని పేర్కొన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ దీపక్ తివారితో ఫోన్లో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నిల్వ ఉన్న పంటలను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మాట్లాడుతూ రైతులు మొక్కజొన్న పంటను అమ్మేందుకు గ్రామాల్లో రోడ్లపై ఎండబెట్టి సిద్ధంగా ఉంచారని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో వర్షాలు పడితే పంటను కుప్పలు చేసి మళ్లీ ఎండబెట్టేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో పంట కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఎన్ శుభప్రతిపట్టే, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్నవారి వాహనాలకు ఛాంపియన్ స్టిక్కర్లు

వరంగల్ : రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీసులు వినూత్న ప్రచారాన్ని చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులను గుర్తించి, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి వారి వాహనాలకు "అరైవ్-అలైవ్ ఛాంపియన్-2026" స్టిక్కర్లను అంటించి అభినందించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఛాంపియన్స్ అవ్వాలని ఏసీపీ సూచించారు.

## రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం

### జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దివాకర టిఎస్

ములుగు : రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చుని, రక్తదాతల సేవ స్ఫూర్తి ప్రశంసా నియమని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు శనివారం ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ -టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని,రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని,అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్సలలో ఎంతో కీలకమని,ముఖ్యంగా ప్రమాదాలు,శస్త్రచికిత్సలు,అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,యువత,పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

## పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్ట

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, ఏప్రిల్ 20( ప్రజా కలం న్యూస్) పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ,మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో వెక్టర్ బార్న్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లా అధికారులు ఫీల్డ్ సందర్శనలు నిర్వహించే సమయంలో ఎక్కడైనా పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపాలిటీ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమలు నీటిలో పెరుగుతాయని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకూడదని, తాగునీటి లీకేజీలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పొదలను తొలగించి దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదన్నారు.ప్రజల్లో పారిశుధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి వెక్టర్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలనిసూచించారు. ప్రతి గ్రామంలో మే నెలలోనే ఆయిల్ బాల్స్ సరిపడా నిల్వ ఉంచాలని, మండల స్పెషల్ అధికారులు తమ పర్యటనల్లో వాటి నిల్వలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పి. హెచ్.సీ స్థాయిలో అవసరమైన టెస్ట్ కిట్లు, మందులు సిద్ధంగా ఉంచాలని, దీనికి డీఎంహెచ్ఓ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని, ఆ ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య చర్యలు, టెస్టింగ్ నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న నిర్మాణ పనులు, ప్రాజెక్ట్ ప్రాంతాలను పరిశీలించి దోమల పెరుగుదలకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వినియోగించాలనీ సూచించారు. గత చరిత్ర ఆధారంగా గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మిల్లర్లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని స్వీకరించే విధంగా చూడాలని, కొనుగోళ్లలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## మండల సమైక్య మీటింగ్ లో దళిత మహిళలకు అవమానం

- అవమానం వెనకాల అకౌంటెంట్ హస్తం
- వివో ఏ లకు వత్తాసు పలుకుతున్న ఏపీఎం



ప్రజా కలం ఏప్రిల్ 20 వాజేడు:ఒకవైపు ప్రజా ప్రభుత్వం మహిళలను లక్షాధికారులను చేయాలని ఉద్దేశంతో అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళా పక్షపాతిగా పనిచేస్తున్న తరుణంలో దానికి భిన్నంగా ములుగు జిల్లా వాజేడు మండలంలో మండల సమైక్య మీటింగ్ లో దళిత మహిళలను అవమానం చేయడం గమనర్హం ఈ అవమానం వెనకాల ఓ బీసీ మహిళ అయినటువంటి అకౌంటెంట్ హస్తం ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మండల సమైక్య మీటింగ్ జరిగిన అనంతరం వివో ఏ లు గ్రామ సమైక్య సభ్యులు మండల సమైక్య సభ్యులు భోజనం చేస్తారు భోజనం వడ్డించే క్రమంలో మండల సమైక్య కార్యదర్శి తిప్పనపల్లి ఉత్తరమ్మ భోజనం వడ్డించగా నువ్వు ఒక దళితురాలువు మాదిగ కుటుంబానికి చెందిన వ్యక్తివి నువ్వు భోజనం వడ్డిస్తే మేం తినముఅంటూ వివోఏ అవమానించడం పట్ల దళిత మహిళలు మండిపడుతున్నారు.వివోఏతో అకౌంటెంట్ భవాని అనిపించినట్లు సమాచారం మండల సమైక్య అధ్యక్షురాలు ఇటీవల రాజీనామా చేయడం ఆమె తర్వాత ఉన్న కార్యదర్శి నీ వివోఏ అవమానపరచడం ఎంతవరకు సబబు అని మహిళలు మండిపడుతున్నారు ఇంత జరుగుతున్న ఏపీఎం వివోఏల వైపు మాట్లాడుతూ వత్తాసు పలకడం పట్ల డ్వాక్రా సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పాలకవర్గాన్ని గౌరవించాల్సిన వివో ఏలు ఎలా అవమానపరుస్తారని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మండల సమైక్య కార్యదర్శి ఉత్తరమ్మకు జరిగిన అవమానంపై డ్వాక్రా సంఘాల మహిళలు మండల సమైక్య సభ్యురాలు కలిసి వాజేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై రాజీ పడాలని ఏపీఎం సతీష్ ఒత్తిడి చేయడం గమనార్హం దళిత మహిళలను అవమానించడ పట్ల దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు దళిత మహిళలను అవమానించడానికి కారకులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.వివో ఏలు మహిళా సంఘాల నుంచి లోన్ ఇప్పిస్తానని కొంత డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని సదరు గ్రామ అధ్యక్షురాలు ఏపీఎం దృష్టికి తీసుకెళ్లినా కూడా ఏపీఎం పట్టించుకోవడం లేదు గ్రామ సమైక్య సభ్యులు మండిపడుతున్నారు

## రేవంత్... నేషనల్ స్ట్రాటజిస్ట్..



హైదరాబాద్ : ఒకప్పుడు కాంగ్రెస్ అంటే ఢిల్లీ నుండి వచ్చే ఆదేశాల కోసం రాష్ట్ర నేతలు వేచి చూసే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చే సలహాలు, ఆయన రూపొందించే వ్యూహాలు ఇప్పుడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కి దిక్సూచిగా మారుతున్నాయి. కేవలం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి అగ్రనేతలకు నమ్మకమైన 'నేషనల్ స్ట్రాటజిస్ట్'గా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరు ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.రాజకీయాల్లో ప్రత్యర్థి వేసే ఎత్తుగడలకు ప్రతిస్పందించడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థిని తన దారిలోకి తెచ్చుకోవడం మరో ఎత్తు. రేవంత్ రెడ్డి సరిగ్గా ఇదే చేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో "బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది" అనే నినాదాన్ని ఆయన క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లారు. ఈ ఒక్క వ్యూహం దేశవ్యాప్తంగా బీజేపీని ఆత్మరక్షణలో పడేసింది. రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలను కాంగ్రెస్ ప్రధాన ఎజెండాగా మార్చడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, దూకుడుతో కూడిన ఎజెండాను సెట్ చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం ఉత్తరాది – దక్షిణాది రాష్ట్రాల మధ్య చిచ్చు పెడుతోంది. జనాభా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గుతాయన్న ఆందోళనలో రేవంత్ రెడ్డి ఒక 'హైబ్రిడ్ మోడల్'ను తెరపైకి తెచ్చారు. ఉత్తరాది రాష్ట్రాలకు కోపం రాకుండా, అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు గండి పడకుండా ఆయన ప్రతిపాదించిన ఈ వినూత్న ఫార్ములా ఇప్పుడు కాంగ్రెస్ అధికారిక విధానంగా మారుతోంది. సంక్లిష్టమైన సమస్యలకు సరళమైన, ఆమోదయోగ్యమైన పరిష్కారాలు చూపడం ద్వారా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఒక 'థింక్ ట్యాంక్'గా మారారు.రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో 'స్టార్ క్యాంపెయినర్'గా దూసుకుపోతున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక వంటి కీలక విషయాల్లో రేవంత్ చొరవ చూపడం ఆయన స్థాయికి నిదర్శనం. గతంలో అహ్మద్ పటేల్ వంటి నేతలు పోషించిన వ్యూహాత్మక పాత్రను రేవంత్ రెడ్డి భర్తీ చేస్తున్నారనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దక్షిణ భారతదేశంలో బీజేపీని నిలువరించాలంటే రేవంత్ లాంటి దూకుడున్న నేత అవసరమని ఏఐసీసీ గట్టిగా నమ్ముతోంది.ప్రస్తుతం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో ఒక స్వర్ణయుగం నడుస్తోంది. అటు రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా పాలన సాగిస్తూనే, ఇటు కేంద్రంలో మోదీ సర్కార్‌ను సూటిగా ప్రశ్నించే గొంతుకగా మారారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన కేవలం ఒక ముఖ్యమంత్రి మాత్రమే కాదు, రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాల్లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టే ఒక బలమైన 'పొలిటికల్ అసెట్'. రేవంత్ రెడ్డి రూపొందిస్తున్న ఈ 'తెలంగాణ మోడల్' వ్యూహాలు రేపు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పూర్వవైభవానికి పునాది వేస్తాయనడంలో సందేహం లేదు.

## భోగసముద్రం చెరువులో శుభ్రత కార్యక్రమం

పెనుకొండ : సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలో "జలం-జీవం" అనే ప్రధాన నినాదంతో "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం భాగంగా పెనుకొండ మండలంలోని భోగసముద్రం చెరువులో విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారుఉవి. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని చెరువులోని చెత్తను తొలగించారు. నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, "జలం ఉంటేనే జీవం ఉంటుంది" అనే భావనను ప్రజల్లో నాటేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. చెరువులు, కాలువలు శుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డివారి మంజునాథ్ తో పాటు నాయకులు,అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, యువత పాల్గొని శుభ్రతకు తమ మద్దతు తెలిపారు..

## ఏప్రిల్ 25న ఒంటిమిట్టలో శ్రీ సీతమ్మవారి జయంతి మహోత్సవం

కడప : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఏప్రిల్ 25వ తేదీన శ్రీ సీతమ్మవారి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పర్వదినం సందర్భంగా ఆలయం భక్తి పరవశంతో నిండిపోనుంది.ఈ సందర్భంగా 25వ తేదీ శనివారం ఉదయం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు పలు వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. కార్యక్రమాలు ఆలయ ప్రదక్షిణతో ప్రారంభమై, భగవత్ అనుజ్ఞ, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారి విశేష ఆరాధన, అమ్మవారికి వసంతిక పూజ, సహస్రనామార్చన భక్తిశ్రద్ధలతో సాగుతాయి.తదనంతరం నివేదన, మహా మంగళహారతి, వేదస్వస్తి, సాత్తుమొర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారు.ఈ పుణ్యదినాన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతమ్మవారి అనుగ్రహం, కృపాకటాక్షాలను పొందాలని టిటిడి ఆకాంక్షిస్తోంది.

## ఏకకాలంలో పాన్ షాపులు, కిరాణా దుకాణాలలో పోలీసుల తనిఖీలు

హైదరాబాద్ : నగర పోలీస్ కమిషనర్ విసీ సజ్జనార్ ఆదేశాల మేరకు నగరంలోని పాన్ షాప్ లు, కిరాణాదుకాణాలలో పోలీసులు ఏక కాలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బ్యాండ్ చేసిన నిషేధితమైన గుట్కా ప్యాకెట్లను సిగరెట్ డబ్బాలతో పాటు మరికొన్ని వస్తువులు అక్రమంగా అమ్ముతుండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.ముఖ్యంగా స్కూల్ సమీపంలో ఉన్న పాన్ షాపులను టార్గెట్ చేసి వారి వద్ద నుండి పెద్ద ఎత్తున గుట్కాలు పాన్ మసాలాలు స్వాధీన పరుచుకొని వారిపై కేసులు నమోదు చేశారు.నిషేధిత మరక ద్రవ్యాలు,గుట్కాలు,పాన్ మసాలాలు సెల్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసి మానవత్వం చాటిన దొనకొండ రమేష్

తుంగతుర్తి : వేసవి ఎండలు తీవ్రరూపం దాల్చిన వేళ ప్రజల దాహార్తిని తీర్చేందుకు తుంగతుర్తి మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుంగతుర్తి పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుండి వివిధ అవసరాల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, ప్రయాణికులకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజూ చల్లని తాగునీరు అందుబాటులో ఉంచుతూ ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు.చలివేంద్రం వద్ద దాహం తీర్చుకున్న ప్రజలు స్పందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, వేసవికాలంలో మరిన్ని చోట్ల కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలకి దాహార్తి తీరుతుందని అన్నారు.

## పద్మారావునగర్ లో కూల్చివేతలు

సికింద్రాబాద్ : పద్మారావు నగర్ ,గాంధీ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఫుట్ పాత్ లపై వెలసిన ఆక్రమణలను జిహెచ్ఎంసి ప్రాఫిట్ అధికారులు సంయుక్తంగా తొలగించారు. పాదచారుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన షెడ్లు, తాత్కాలిక దుకాణాలు, నిర్మాణ సామగ్రిని జేసీబీల సహాయంతో క్లియర్ చేశారు. ట్రాఫిక్ సమస్యలు పెరగడంతో పాటు ప్రజలు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి రావడంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్థానిక మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్ శాఖలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి...

## పద్మారావు నగర్ లో ఎమ్మెల్యే తలసాని పర్యటన

హైదరాబాద్ : పద్మారావు నగర్ ప్రాంత ప్రజలు 30 సంవత్సరాలకు పైగా ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్య నుండి శాశ్వత విముక్తి లభించబోతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన గాంధీ హాస్పిటల్ బ్యాక్ లేన్ పద్మారావు నగర్ మెయిన్ రోడ్ లో శాంభవి అపార్ట్మెంట్ వద్ద 72 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్ లైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి గురించి అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు. పైప్ లైన్ పనులకు అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ అడ్డంకిగా ఉన్నాయని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి పనులు సాఫీగా జరిగేలా సహకరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. తమ సమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరదనీటితో పద్మారావు నగర్ మెయిన్ రోడ్ నిండిపోయి ప్రజలు ఇండ్ల లో నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి ఉండేదని అన్నారు.

## భక్తుల సందడిలో కొత్తపల్లిలో పెద్దిరాజు -పెద్దమ్మల కల్యాణోత్సవం.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 20.

రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో భక్తి పారవశ్యం నెలకొంది. ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన పెద్దమ్మ తల్లి తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా



సోమవారం పెద్దిరాజు--పెద్దమ్మల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొని, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణోత్సవం వైభవంగా కొనసాగింది. వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు జపాలు, హారతులతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్యామల మల్లేశం, రాయపోల్ ఎస్సై మానస హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంప్రదాయాలను కొనసాగిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ సమాజానికి శుభప్రదమని పేర్కొన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి.

### అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 20.

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్



హమీద్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్‌తో కలిసి ఆయన ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 163 ఫిర్యాదులు అందాయి. వీటిలో భూ సంబంధిత, గృహ నిర్మాణం, ఆసరా పింఛన్లు మరియు ఇతర సమస్యలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి. అర్జిదారులు మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో నాగరాజమ్మ, ఏఓ రాజ్ కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ కాంగ్రెస్ లో చేరిక.

### - టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ మనీషా బాల్ రాజ్ గౌడ్.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా కలం):

సదాశివపేట మండలం లోని పెద్దాపూర్ సర్పంచ్ మనీషా బాలరాజ్ గౌడ్ , వార్డు మెంబర్లు పత్తి అనసూయ, బండరాజు, పడకండి శ్రీకాంత్ మరియు పెద్దాపూర్ గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్, నరహరి, రంగని శివకుమార్ ,రంగని కిరణ్ గౌడ్, చక్రపాణి, నల్ల రమేష్, వడ్ల నిరంజన్ ,అలివాద అరుణ్ ,ఎండి అశ్వక్, సల్మాన్ ,మక్సుద్ ,ఎం రవి, అఖిలేష్ గౌడ్ ,రాకేష్ గౌడ్, అంతం సంతోష్ ,శ్రావణ్ కుమార్, హరి ప్రసాద్ ,రంగని మల్లేశం ,సార సతీష్ కుమార్ మరియు మిగతావారు బిఆర్ఎస్ పార్టీ నుండి సోమవారం నాడు అధికార కాంగ్రెస్ పార్టీలోకి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో కలవడం జరిగింది. అధికార పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ తోపాజి అనంత కిషన్ , సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి , సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ , మాజీ బ్లాక్ అధ్యక్షుడు మగ్దూం పటేల్ , కంబాలపల్లి భారతమ్మ బాబు, ఆంజనేయులు ,పెద్దాపూర్ ఉపసర్పంచ్ సందీప్, గ్రామ అధ్యక్షుడు బండ అరుణ్, బిక్షపతి, కొమరయ్య మరియు మిగతావారు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేయాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఏప్రిల్ 20,(ప్రజా కలం)

ప్రజావాణికి(48) ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (48) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్న వినస్తా అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ శాఖ--08 , ఇతర శాఖలు -40 , మొత్తం 48 దరఖస్తులు అందాయి.

అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయకుండా ఉండకూడదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి( రెవెన్యూ),జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం

### - మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్

### -గజ్వేల్ లో ఘనంగా శ్రీ బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు



గజ్వేల్ :20 ఏప్రిల్

( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లో వీరశైవ లింగాయత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్ మాట్లాడుతూ 12 వ శతాబ్దంలోనే కుల మతాలకు అతీతంగా,సమానత్వాన్ని బోధించారని,వారి బోధనలు అనుసరణీయమని,శ్రమే దైవం అని చెప్పిన వారి సూక్తిని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పద్మాబాయి నర్సింగరావు, కౌన్సిలర్స్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,గాడి పల్లి భాస్కర్,డాక్టర్ నరేష్ బాబు,డాక్టర్ కుమార స్వామి, బాలకుమార్ సంకరి,వీరశైవ లింగాయత్ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాయపోల్ తిమ్మక్‌పల్లి గ్రామాల తొలి ఎంపీటీసీ బాగన్నగారి దత్తారెడ్డి కన్నుమూత.

సిద్దిపేట ప్రజాకలం, ఏప్రిల్ 20.

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ బాగన్నగారి దత్తారెడ్డి (80) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. దత్తారెడ్డి అప్పటి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో ముందుండేవారు. 1995 మార్చి 6న జరిగిన ఎన్నికల్లో రాయపోల్, తిమ్మక్‌పల్లి గ్రామాల ఉమ్మడి స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి, ఆ గ్రామాల తొలి ఎంపీటీసీగా గుర్తింపు పొందారు. ఎంపీటీసీగా ఎన్నికైన అనంతరం గ్రామాల అభివృద్ధికి కృషి చేసి, ప్రజల సమస్యల పరిష్కారంలో నిస్వార్థంగా సేవలందించారు. గ్రామంలోనే నివసిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేవారు. గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, నాలుగు దశాబ్దాలపాటు రాజకీయాల్లో కొనసాగి ఉమ్మడి మండల సీనియర్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అప్పటి దొమ్మట ఎమ్మెల్యే, మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరుపొందారు. దత్తారెడ్డి మృతి పట్ల దౌల్తాబాద్, రాయపోల్ మండలాలకు



చెందిన పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.






## సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించాలి

### : టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

### మహాత్మా బసవేశ్వరుని సందేశం ఆచరణీయం: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 20:( ప్రజా కలం):

మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్ తదితరులు పాల్గొని బైపాస్ రోడ్డులో ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా బసవేశ్వరుడు సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, న్యాయం, ధర్మం వంటి విలువలను ప్రచారం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను అనుసరించాలని సూచించారు. అలాగే చదువు ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బసవేశ్వరుడు చేసిన కృషి ప్రస్తుత తరానికి ఆదర్శమని తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, "మనుషులంతా ఒక్కటే, అన్న మహాత్మా బసవేశ్వరుని సందేశం ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని అన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జగదీష్, లింగాయత్ సమాజ ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ మల్లన్న స్వామి జాతర్లు పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చేరు ఏప్రిల్ 20 (ప్రజల )ప్రతినిధి

పటాన్చెరు ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో గల మల్లన్న స్వామి



దేవాలయంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేతంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, శ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### నేడు సాయంత్రం రావిరాల గ్రామంలో హిందూ సమ్మేళనం

## హిందూ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు

### ముఖ్యఅతిథిగా శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ

### మహిళా వక్త సేవిక స్వామికి సికింద్రాబాద్ విభాగ కార్యవాహిక విజయలక్ష్మి

### హిందూ బంధువులందరూ తరలిరావాలని పిలుపునిచ్చిన పులియోజు వెంకటాచారి

మహేశ్వరం ఏప్రిల్ 18. (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామంలో మంగళవారం సాయంత్రం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భారతదేశంలోని హిందువులకు హిందూ ధర్మం ఆత్మ అని దానిపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం తోపాటు ఐక్యతను పెంపొందించడం కోసం హిందూ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పులియోజు వెంకటాచారి తెలిపారు. ఈ సందర్భంగా




పులియోజు వెంకటాచారి మాట్లాడుతూ రావిరాల గ్రామానికి చెందిన కాటన్ భాస్కర్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు జరిగే కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. మహిళా వక్త సేవిక స్వామికి సికింద్రాబాద్ విభాగ కార్యవాహిక విజయలక్ష్మి వక్తగా హాజరుకానున్నారు. హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పులియోజు వెంకటాచారి కోరారు.



# తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ అంశాలకు ప్రథమ ప్రాధాన్యత..

- నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించండి..
- ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు..
- ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే భూములు సేకరించాలి..
- గ్రామ కంఠాల పరిధిలోని ఇండ్ల నిర్మాణ అనుమతుల్లో సాంకేతిక ఇబ్బందులు తొలగించండి..
- గడ్డపోతారం పరిధిలో నూతన ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటుకు కసరత్తు..
- అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి.. - పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నియోజకవర్గస్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం

పటాన్ చేరు ఏప్రిల్ 20 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన తాగునీరు సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యం అంశంలో అలసత్వం వహించవద్దని.. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పర్యవేక్షించాలని ఆయా శాఖల ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్, పటాన్చెరు బల్దియా డిప్యూటీ కమిషనర్లు, ఆయా మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ చైర్మన్లు, విద్యుత్, నీటిపారుదల, పిసిబి, జాతీయ రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, జలమండలి, పరిశ్రమలు, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో వివిధ అంశాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. లో వోల్టేజి సమస్యలు తలెత్తకుండా విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఐదు మున్సిపాలిటీలకు మంజూరైన 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు జిహెచ్ఎంసి పరిధిలోని 9 డివిజన్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వంతో చర్చించి మరిన్ని నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అమీన్పూర్ పరిధిలో 23 కోట్ల రూపాయలతో 55 పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జలమండలి జిఎం శ్రీనివాస్ కు సూచించారు. నూతన పైపులైన్ల ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని ఇప్పటికే జలమండలి ఎండి అశోక్ రెడ్డికి సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మంచినీటి పంపిణీ అంశంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు బల్దియా పరిధిలోని పార్కుల సుందరీకరణ కోసం 10 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు అభివృద్ధి పనుల అంశంలో విద్యుత్, జలమండలి, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ మూలంగా ప్రభుత్వ భూముల లభ్యత అత్యంత ఆవశ్యకమని.. ప్రజా ప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ఇందుకు భిన్నంగా పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్, పరిశ్రమలకు కేటాయిస్తే ప్రజా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు జిన్నారం మున్సిపల్ పరిధిలోని నల్తూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని.. అతి త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వే నెంబర్ లో నవోదయ పాఠశాల ఏర్పాటు కోసం భూమి కేటాయింపు జరిగిందని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. ఇదే సర్వే నంబర్ లో ఎస్టిపి కోసం కేటాయించిన 10 ఎకరాల భూమిని ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా రద్దు చేయాలని కలెక్టర్ ని కోరనున్నట్లు తెలిపారు గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్ టి పి ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు మున్సిపాలిటీ జిహెచ్ఎంసి పరిధిలో విలీనమైన గ్రామాలలోని గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల అనుమతుల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకూడదని నిధుల కొరత ఉంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

# వేసవి సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా... జరభద్రం!

-వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

-రానున్న 2--3 రోజులలో ఎండ తీవ్రత అధికం - జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,




సంగారెడ్డి ప్రతినిధి ,ఏప్రిల్ 20: (ప్రజా కలం):

వేసవి సెలవుల దృష్ట్యా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో చాలామంది తమ సొంత గ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున, ఊరికి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు.

వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, కుంటలు వంటి లోతట్టు ప్రాంతాలకు ఈతకు వెళ్లే సందర్భంలో లోతైన ప్రాంతాలు, తెలియని ప్రదేశాలు ప్రమాదకరమని, తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రానున్న రెండు నుంచి మూడు రోజులలో రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు చేయకూడదని అన్నారు.

వేసవి కాలంలో పాటించవలసిన జాగ్రత్తలు -- జిల్లా పోలీసుల సూచనలు:

-ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం మంచిది.

-ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.

-ద్విచక్ర వాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలి; రోడ్డుపై నిలపరాదు.

-విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.

-బయట పార్క్ చేసే వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ కూడా వేయాలి.

-ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం.

-సీసీ కెమెరాలను ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తే మొబైల్ ద్వారా ఎక్కడి నుంచైనా ఇంటిని పర్యవేక్షించవచ్చు.

-తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి. సమీప పోలీస్ స్టేషన్ అధికారులు, ఇతర అధికారుల ఫోన్ నంబర్లు సెల్ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి.

-అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల గురించి డయల్ 100 లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలి.

-సుదూర ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు సమీప పోలీస్ స్టేషన్‌లో మీ వివరాలు నమోదు చేయడం మంచిది.

-ప్రయాణాల్లో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలి.

-చెరువులు, కుంటలలో ఈతకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి; తెలియని ప్రదేశాల్లో ఈతకు వెళ్లకపోవడం మంచిది.

-ఎండ తీవ్రత అధికంగా ఉండే మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు వాయిదా వేసుకోవడం ఉత్తమం.

# ఎండ తీవ్రత ఉన్నందు వలన ముందస్తు చర్యలు చేపట్టాలి

## -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, ఏప్రిల్ 20,(ప్రజా కలం)

ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఎండ తీవ్రత ఉన్నందువలన తగు జాగ్రతలు తీసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారము జిల్లా అధికారులతో వేసవి తీవ్రత (హీట్‌వేవ్) నేపథ్యంలో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రత (హీట్‌వేవ్) దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు.

బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.హీట్‌వేవ్ ప్రభావం వల్ల అలసట, తలనొప్పి, వాంతులు, చెమటలు ఎక్కువగా పట్టటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు.

కూలీలు, కార్మికులు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లోనే పనులు



నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారి తగిన చర్యలు తీసుకోవాలని , బస్టాండ్ , రైల్వే స్టేషన్ ల దగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో షెడ్డు , తాగునీరు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారికి సూచించారు.

జిల్లాలోనీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ హాస్పటలలో డాక్టర్లు సిబ్బంది మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు వేసవి కాలమైనందున అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశములో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, వీఆర్వో సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచాలి

## - రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు.



సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 20 :(ప్రజా కలం):

రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తు సోమవారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ లతో సమావేశమై ఆయా విభాగాల పనితీరు, రోగులకు అందుతున్న సేవల నాణ్యత, డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ అమలు, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంచడం అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు బాధ్యతతో, సేవా దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. రోగులకు సమయానికి నాణ్యమైన చికిత్స అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పేషెంట్‌కు సంబంధించిన వివరాలు అవుట్‌పేషెంట్/ఇన్ పేషంట్ ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, ఫార్మసీ వివరాలు తదితర అన్ని సమాచారం తప్పనిసరిగా హెల్త్ ప్రొఫైల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా రోగి ఎక్కడైనా చికిత్స పొందినప్పటికీ పూర్తి ఆరోగ్య చరిత్ర అందుబాటులో ఉండి, సరైన వైద్య సేవలు అందించడానికి సులభతరం అవుతుందని తెలిపారు.

సైకియాట్రిక్, జెరియాట్రిక్, అడిక్షన్ మరియు ట్రాన్స్ జెండర్ రోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ సేవలు అందించాల్సిందిగా సూచించారు. ఇందుకోసం సామాజిక సోషల్ వర్కర్, కౌన్సిలర్ ను ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ డే కేర్ సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లకు తగిన వైద్య చికిత్సలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అవుట్‌పేషెంట్ సేవలు (హాం) అన్ని ఒకే చోట సౌకర్యవంతంగా ఉండేలా ఏర్పాటు చేయడానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టీజీఎంఎస్ ఐ డి సీ ఇంజనీర్లను ఆదేశించారు.

ఈ సందర్భంగా క్యాన్సర్ చికిత్స విభాగం, అడిక్షన్ ట్రీట్మెంట్ సెంటర్, జీరియాట్రిక్ విభాగాలను,క్రిటికల్ కేర్,ఫార్మసి, అవుట్‌పేషెంట్ సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరేంద్ర కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వసంత్ కుమార్, డా. అనిల్ కుమార్, వివిధ విభాగాల హెచ్ ఓ డీలు, టీజీ ఆన్‌లైన్ బృందం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఖానాపూర్ రోడ్డు విస్తరణ బాధితులకు అండగా ప్రభుత్వం

## 170 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




గండిపేట్,రాజేంద్రనగర్ ఏప్రిల్ 20,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామం సబితా నగర్‌లో రోడ్డు విస్తరణ కారణంగా ఇళ్లను కోల్పోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. రోడ్డు వైండింగ్‌లో ఇళ్లు కోల్పోయిన 170 బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పిస్తూ, వారికి కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది.

ఈ ఇళ్లకు సంబంధించిన పట్టాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల కోసం ఇళ్లను త్యాగం చేసిన పేదలందరికీ తగిన న్యాయం చేయాలనే ఉద్దేశంతో, వారికి మెరుగైన వసతులతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. పారదర్శకమైన పద్ధతిలో అర్హులైన 170 మందికి ఈ కేటాయింపులు జరిగాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమకు గూడు కల్పించినందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట,రాజేంద్రనగర్ ఏప్రిల్ 20,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలంలో కల్యాణలక్ష్మి మర శాదీ ముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ గారు 104 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి మరియు శాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు పేద మరియు మైనారిటీ కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉండి, వారి వివాహ ఖర్చుల భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





## రిటైర్ ఉద్యోగులు మంత్రికి ఘణంగా సన్మానం

### -తెలంగాణ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ఘన సన్మానం.

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 20( ప్రజా కలం):

రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు మంజూరు చేసినందుకు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని జోగిపేట కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులను మంజూరు చేయడాన్ని వారు స్వాగతించారు. డిజిటల్ హెల్త్ కార్డుల పంపిణీ పై సంగారెడ్డి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జోగిపేట అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్, నవీన్ కుమార్, వీరేశం, సదాశివ గౌడ్, నరసింహులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ బ్యారేజీ పనుల్లో కె ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ యంత్రాలు

### మట్టి పరీక్షల కోసం డ్రిల్లింగ్ చేస్తున్న భారీ బోర్ వెల్స్ పునరుద్దరణ పనులను పర్యవేక్షిస్తున్న కె ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 20,(ప్రజా కలం)

మేడిగడ్డ బ్యారేజీ పునరుద్దరణ పనుల్లో కె ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ కు చెందిన అత్యాధునిక యంత్రాలు పని చేస్తున్నాయని గతంలో బ్యారేజీ



కూలిపోవటానికి గల కారణాలను అన్వేషించేందుకు భారీ బోర్ వెల్ యంత్రాలతో డ్రిల్లింగ్ చేస్తున్నారు..డ్యామేజీ గల కారణాలు అన్వేషించి మళ్లీ నష్టం జరగకుండా బ్యారేజీ పనులను ఎలా పునరుద్దరించాలో తీసుకోవాల్సిన చర్యలపై కె ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.కాసేపట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. ప్రస్తుతం కె ఎల్ ఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న మట్టి పరీక్షలను పరిశీస్తారు. అనంతరం నవంబర్ నుంచి పునరుద్దరణ పనులను చేపట్టి వచ్చే ఏడాది ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం నిర్మాణం జరిగింది. నాణ్యత లోపించటంతో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. ప్రస్తుతం జరుగుతున్న పునరుద్ధరణ పనుల్లో కె ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ కు చెందిన అత్యాధునిక సాంకేతిక యంత్రాలు పని చేస్తున్నాయని అన్నారు.

## గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం

### 11 వ వార్డు 13 వ వార్డులో నూతన మోటార్ పంప్ సెట్ ఏర్పాటు చేసిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం, ఏప్రిల్ 20, (ప్రజా కలం)

సోమవారం నాడు గ్రామ పంచాయతీ మహేశ్వరం పరిధిలోని 11వ వార్డులో మిద్దింటి ప్రభాకర్ గారి ఇంటి వద్ద, 13వ వార్డులో తైదల లక్ష్మి ఇంటి వద్ద వల్లెపు అనంతయ్య గారి ఇంటి వద్ద 8 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో గ్రామ ప్రజలకు త్రాగునీటి సరఫరా కొరకు నూతన మోటార్ పంప్ సెట్ త్రాగునీటి సరఫరా పైప్ లైన్ వేయడం జరిగింది. తదంతరము గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ వేసవి కాలమును దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడకుండా, గ్రామ ప్రజలు ఎవరు కూడా త్రాగు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొకుండా ఉండడానికి గ్రామంలో నూతన పంప్ సెట్ త్రాగునీటి సరఫరా పైప్ లైన్ వేయడం జరిగిందని ప్రజలకు నిరంతర త్రాగు నీటి సరఫరా చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం , పంచాయతి కార్యదర్శి సుజాత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## తారా ప్రభుత్వ కళాశాలలో దోస్తు ద్వారా డిగ్రీ అడ్మిషన్లు.

### - ఈనెల 15 నుంచి మే 07 వరకు అడ్మిషన్లు.





సంగారెడ్డి ప్రతినిధి
ఏప్రిల్ 20(ప్రజా కలం):

తారా ప్రభుత్వ కళాశాల ,సంగారెడ్డిలో ఇంటర్మీడియట్ పాసైన అభ్యర్థులకు దోస్తు ద్వార డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభమైనాయని, కళాశాలకు వెబ్ ఆప్షన్ లో మొదటి ప్రాధాన్యత ఇచ్చి కళాశాలలో అడ్మిషన్లు పొందవచ్చునని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి తెలంగాణలోని 10 ఉన్నతమైన కళాశాలలో ఒకటని, ఈ కళాశాలలో ఉన్నత విద్యార్హతలు కలిగి, అత్యంత అనుభవమున్న అధ్యాపక బృందం చే బోధన జరుగుచున్నదని, ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థులు దీనిని దృష్టిలో ఉంచుకొని తారా కళాశాలకు దోస్తులో మొదటి ప్రాధాన్యత ఇచ్చి అడ్మిషన్ పొందవచ్చునని తెలిపినారు. దోస్తు ద్వార మొదటి దశ అడ్మిషన్లు ఈనెల 15 నుండి మే 7వ తారీకు వరకు ఉంటాయని, వెబ్ ఆప్షన్లు ఈనెల 30 నుండి మే 8వ తేదీ వరకు ఉంటాయని తెలిపినారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు దోస్తులో నమోదు చేసుకొనుటకు ,ఆధార్ ఓటిపి పద్ధతి ద్వారా, మొబైల్ యాప్ ద్వార, మీసేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపినారు. దోస్తులో నమోదు చేసుకోవడానికి ఇంటర్మీడియట్ 1.మార్కుల మెమో, 2.ఆధార్ కార్డు, 3.మొబైల్ నెంబరు, 4.కుల ధృవీకరణ పత్రము, 5.ఆదాయ ధ్రువీకరణ పత్రము 6. వికలాంగుల సర్టిఫికెట్ ఒకవేళ ఉంటే, 7.ఎన్సిసి, క్రీడలు వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు ఉంటే వాటిని తీసుకొని సమీపంలోని దోస్తు సెంటర్ ను గానీ, ఆన్లైన్ సెంటర్ ద్వారా గాని దోస్తు ద్వారా కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో సైన్స్ విద్యార్థులకు అన్ని రకాల లేబరేటరీ సదుపాయాలు ఉన్నాయని, బీసీఏ అభ్యర్థులకు ప్రత్యేక కంప్యూటర్ సదుపాయం ఉందని, వీటితో పాటు అతిపెద్ద లైబ్రరీ, స్పోర్ట్స్, గేమ్స్ మరియు జిమ్ కు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయని తెలిపినారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలలో విద్యార్థులు రాణించడానికి ప్రత్యేకంగా ఎన్సిసి, ఎన్ ఎస్ ఎస్ ఆరు విభాగాలు పనిచేస్తున్నాయని తెలిపినారు. కళాశాలలో ప్రభుత్వ స్కాలర్షిప్ సదుపాయం ఉందని, దానితో పాటు ప్రత్యేకంగా అమ్మాయిలకు మలబార్ గోల్డ్ స్కాలర్షిప్ సదుపాయాన్ని, అదేవిధంగా అర్హతలు కలిగిన అమ్మాయిలకు మూడు సంవత్సరాల పాటు, సంవత్సరానికి 30 వేలు అజీమ్ ప్రేమ్జీ స్కాలర్షిప్ సదుపాయాన్ని కళాశాల కల్పిస్తున్నదని తెలిపినారు. తారా కళాశాలలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యాబోధన చేయడం జరుగుతుందని, విద్యతో పాటు ఇతర రంగాలలో విద్యార్థులు అభివృద్ధి చెందడానికి కావలసిన అన్ని సదుపాయాలను కళాశాల కల్పిస్తున్నదని పేర్కొన్నారు. కావున విద్యార్థులు దోస్త్ అడ్మిషన్లలో తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ పొందగలరని పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములను సర్వే చేసి సరిహద్దులను ఏర్పాటు చేయాలి

### మహేశ్వరం మండల ఎంఆర్ఓ కు వినతి పత్రం అందజేసిన పీపుల్ వాయిస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గన్నోజు మహేష్ చారి ప్రధాన కార్యదర్శి నడ్డి నర్సింహా



మహేశ్వరం, ఏప్రిల్ 20,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల ఎంఆర్ఓ కి పీపుల్ వాయిస్ ఆర్గనైజేషన్ తరపున హొముఖ్యమైన ప్రజా సమస్యలపై మెమోరాండాలు సమర్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మండలంలోని ప్రభుత్వ భూముల పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా క్రింది అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను తక్షణమే పూర్తి స్థాయిలో సర్వే చేయించి, వాటి సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని డిమాండ్ చేశారు.దుబ్బచర్ల గ్రామంలో సర్వే నంబర్ 40,81/1 ప్రభుత్వ అసైండ్ భూములను కూడా తక్షణమే సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు అసెయిన్డ్ భూములలో మైనింగ్ మాఫియా రాత్రి వేళల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి, అడ్డగోలుగా తరలింపు చేస్తున్నారని ఆరోపించారు.అక్రమ చర్యల వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం కలగడంతో పాటు భవిష్యత్‌లో భూములపై వివాదాలు తలెత్తే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.కాబట్టి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించాలి అక్రమ మట్టి తవ్వకాలను పూర్తిగా అరికట్టాలి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని పీపుల్ వాయిస్ ఆర్గనైజేషన్ విజ్ఞప్తి చేసింది.ఈ అంశంపై ఎంఆర్ఓ గారు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రంలో పీపుల్ వాయిస్ ఆర్గనైజషన్ అధ్యక్షులు గన్నోజు మహేష్ చారి, ప్రధాన కార్యదర్శి నడ్డి నర్సింహా, ఉపాధ్యక్షులు అశోక్, కార్యదర్శి యాపచెట్టు యాదగిరి, కోశాధికారి దేవేందర్,ఎర్ర రాజు, నడ్డి నరేష్.తదితరులు పాల్గొన్నారు.

## కవిత నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా భారీ ట్రాక్టర్ల ర్యాలీతో దద్దరిల్లిన మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం

### యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్

మహేశ్వరం, ఏప్రిల్ 20,(ప్రజా కలం)

ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా చారిత్రాత్మక ప్రకటనకు మద్దతుగా కదిలిన రైతన్నలు. 'ప్రశ్నించు – పోరాడు – పరిష్కరించు' నినాదంతో కొత్త పార్టీ ఆవిర్భావం.తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ఊరూరా సన్నద్ధం.?మహేశ్వరం రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఆడబిడ్డ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు గౌరవనీయులు కల్వకుంట్ల కవితక్క గారు ప్రకటించబోయే నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గంలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ నెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా జరగనున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభకు మద్దతుగా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ నేతృత్వంలో రైతుల భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.?ఈ భారీ ర్యాలీని తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంచాల వరలక్ష్మి, కోళ శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జ్ తాంద్ర శ్రీనివాసరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి కలిసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ?సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత మరియు సర్వోదయ తెలంగాణే ధ్యేయంగా కవితక్క అడుగులు వేస్తున్నారని నాయకులు కొనియాడారు. "నీళ్లు–నిధులు–నియామకాలు" అనే ఆకాంక్షలు గత మరియు నేటి ప్రభుత్వాల హయాంలో సంపూర్ణంగా నెరవేరలేదని, అందుకే "ప్రశ్నించు – పోరాడు – పరిష్కరించు" అనే నినాదంతో కవితక్క గారు ప్రజల పక్షాన




నిలబడతారని స్పష్టం చేశారు. ?20 ఏళ్ల పోరాట స్ఫూర్తి: గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంలోనూ, రాష్ట్ర ఆవిర్భావంలోనూ కవితక్క పోషించిన పాత్ర అద్వితీయమని, ఇప్పుడు సామాజిక మార్పు కోసం ఆమె చేపడుతున్న ఈ కొత్త ఉద్యమానికి ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా జరిగే కొత్త పార్టీ ఆవిర్భావ సభకు జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి మహిళలు, యువకులు, రైతులు మరియు విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేదభవాని, కటికల కోటేశ్వర్, రాయకంటి జగన్, కప్పాటి శివరామకృష్ణా రెడ్డి మరియు భారీ సంఖ్యలో రైతులు, యువకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు. కవితక్క రాకను ఆహ్వానిస్తూ ర్యాలీ పొడవునా వినిపించిన నినాదాలతో మహేశ్వరం మార్మోగింది.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంతింటి కల సాకారం.

### - పేదల కండ్లల్లో ఆనందం.

### - ఆందోల్--జోగిపేటలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 20:( ప్రజా కలం):

పేదల స్వంత ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆందోల్--



జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు బస్వాపురం మల్లమ్మ--మల్లయ్య, విజయలక్ష్మి--జగదీశ్వర్ ల ఇందిరమ్మ ఇంటిని మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శుభాకాంక్షలు తెలిపారు. స్వంత ఇల్లు కల నిజమవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా,మంత్రి మాట్లాడుతూ, పేదల గృహావసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గృహ నిర్మాణ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి, ఎవరూ ఇల్లు లేకుండా ఉండకుండా చూడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఆందోల్ – జోగిపేటలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం శరవేగంగా నిర్మాణం పూర్తి అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ మాధురి,మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్ రేఖ--ప్రవీణ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం, ఏప్రిల్ 20,(ప్రజా కలం)

సోమవారం నాడు మహేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో 8వ వార్డు నందు 4 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంబించడం జరిగింది. తదనంతరం గ్రామ సర్పంచ్



మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్డు పనులు, డ్రైనేజీ పనులు పెండింగ్ లో ఉన్నాయని, ప్రతి వార్డులో వార్డ్ మెంబర్స్ తమ తమ వార్డులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో మహేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, పంచాయతి కార్యదర్శి సుజాత, గ్రామ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఎన్.సీ.సీ.పై అవగాహన

పటాన్ చేరు ఏప్రిల్ 20 (ప్రజకలం) ప్రతినిధి

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ ఆధ్వర్యంలో, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సీ.సీ) క్యాడెట్లకు సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.సీ.సీ.లోని పరిధి, శిక్షణ, అవకాశాల గురించి ఈ కార్యక్రమంలో పరిచయం చేశారు ఈ సమావేశంలో, వార్షిక శిక్షణా శిబిరం (ఏటీసీ), గణతంత్ర దినోత్సవ శిబిరం (ఆర్డీసీ) తల్ సైనిక్ శిబిరం (టీఎస్సీ) ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) శిబిరంతో సహా వివిధ శిబిరాల ప్రాముఖ్యతను ఎన్.సీ.సీ. అధికారి, సీనియర్ క్యాడెట్లు వివరించారు. ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా, క్యాడెట్లకు మ్యాప్ రీడింగ్, దిక్సూచి వినియోగం, దూరాన్ని అంచనా వేయడం, క్షేత్ర సంకేతాలు, నిర్ధారిత సమయంలో టెంట్లు వేయడం, డ్రిల్, శారీరక శిక్షణ, ఆయుధ నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి, జాతీయ స్థాయి పోటీలు వంటి కార్యకలాపాలను పరిచయం చేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు స్ఫూర్తి, జాతీయ భావనను పెంపొందించడంలో ఈ శిబిరాల పాత్రను ఈ సందర్భంగా ప్రముఖంగా తెలియజేశారు. ఎన్.సీ.సీ. శిక్షణ కేవలం సాధారణ డ్రిల్స్ కు మాత్రమే పరిమితం కాదని, బాధ్యతాయుతమైన, ఆత్మవిశ్వాసం గల పౌరులుగా తీర్చిదిద్దే పరివర్తనాత్మక అనుభవాలను అందిస్తుందని ఈ కార్యక్రమం ప్రస్ఫుటీకరించింది. అసోసియేట్ ఎన్.సీ.సీ. అధికారి లెఫ్టినెంట్ ఎస్.అజయ్ కుమార్ సీనియర్ క్యాడెట్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.









## ఎల్లారెడ్డిలో ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో సోమవారం మహాత్మా బసవ జయంతి ఘనంగా నిర్వహించారు. వీర శైవ జంగమ లింగాయత్ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతి సందర్భంగా నీలకంటేశ్వర ఆలయంలో ఉదయం పూజలు నిర్వహించారు. అనంతరం బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎల్లారెడ్డి మండల వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు ముత్తి వీరప్ప, లింగాయత్ సభ్యులు మాట్లాడుతూ... మహాత్మ బసవేశ్వరుడు 1134-1196 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి, లింగాయత్ ధర్మ స్థాపికుడని పేర్కొన్నారు. కుల వ్యవస్థ, లింగ వివక్షత, మూఢ నమ్మకాలపై పోరాడి అనుభవ మటపం ద్వారా సమానత్వం, సత్యం, శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడని కొనియాడారు. మహాత్మ బసవేశ్వరుడు వీరశైవ లింగాయత్ లను యావత్ భారతదేశానికి ప్రపంచానికి పరిచయం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మండల ప్రధాన కార్యదర్శి కపిల బసప్ప, నాయకులు జంగం సంగప్ప, నాయి కోటి రవీందర్, హనుమంతప్ప, అనిల్, భరత్, పి రవీందర్, రామప్ప, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త.

**- ఘణంగా బసవేశ్వర 893 వి జయంతి వేడుకలు.**

**-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 20:( ప్రజా కలం):

విశ్వగురు, మహాత్మ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం జోగిపేట చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడు, కవి, రాజనీతిజ్ఞుడుగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. వారి బోధనలు, ఆశయాలు ఆచరణీయమన్నారు. "పనే ప్రత్యక్ష దైవం" అని వారు బోధించారన్నారు. ప్రతి వ్యక్తి తన కష్టార్జితం తో జీవించాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని వారు చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, లింగాయత్ సమాజం, సామాజికవేత్తలు,తది తరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

## - సమీక్ష సమావేశంలో ఎంపీడీవో ప్రకాష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో ప్రకాష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్ కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఈ మేరకు క్షేత్ర సహాయకులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులకు ప్రోత్సహిస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. అలాగే సప్లిమెంటరీ ఓటర్స్ మ్యాపింగ్ చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో వినోద్ గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వసతి గృహాలను తనిఖీ చేసిన ఎంపీడీవో...

ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల వసతి గృహంతో పాటు బీసీ బాలికల వసతి గృహాన్ని సోమవారం ఎంపీడీవో ప్రకాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహల్లోని వంట గదులను, తాగునీరు అందించే సెంటెక్సును, స్టోర్ రూమ్లను పరిశీలించి వార్డెన్లకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి







అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న మెనూ ప్రకారం వారికి నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపిఓ వినోద్ గౌడ్, ఆయా వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది, ఉన్నారు.



## ఇందిరానగర్ కాలనీలో డాక్టర్ వాటర్ ప్లాంట్ ని కాళీ చేయించండి

మేడిపల్లి ఎప్రిల్ 20(ప్రజాకలం న్యూస్)

బోడుప్పల్ సర్కిల్ 10వ, డివిజన్ ఇందిరానగర్ కాలనీలో డాక్టర్ వాటర్ ప్లాంట్ ని లీజు గడువు ముగిసినందున డాక్టర్ వాటర్ ప్లాంట్ ని ఖాళీ చేయించి ఆ స్థలాన్ని కాలనీ ప్రయోజనాలకు ఉపయోగించచాలని కాలనీలో వివిధ పార్టీ నాయకులు కోరారు.ఈ మేరకు సోమవారం డిప్యూటీ కమిషనర్ శైలజ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇందిరానగర్ కాలనీలో సంక్షేమ సంఘం స్థలాన్ని 18 సంవత్సరాల క్రితం డాక్టర్ వాటర్ ప్లాంట్ కు లీజుకు ఇవ్వడం జరిగినది. ప్రస్తుతం ఈ లీజు గడువు పూర్తైనప్పటికీ వారు ఇప్పటికీ అదే స్థలంలో డాక్టర్ వాటర్ ప్లాంట్ ని యధావిధిగా కొనసాగిస్తున్నారు.దీని వలన మా కాలనీ ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని అన్నారు.సంక్షేమ సంఘం కార్యకలాపాలకు స్థలం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి డాక్టర్ వాటర్ ప్లాంట్ ని వెంటనే ఖాళీ చేయించి ఆ స్థలాన్ని సంక్షేమ సంఘంగానికి తిరిగి అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు సాయిని అమృతం, మాజీ కో ఆప్షన్ సభ్యులు బత్తుల సుగుణ సత్యనారాయణ,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్, మహాజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ బిక్షపతి, కాలనీవాసులు ఏ.రాములు, మంగ నరసింహ,కె నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.




## వసునూరి సన్నీ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు.

**టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రవణ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సన్నీ.**

మేడిపల్లి ఎప్రిల్ 20(ప్రజాకలం న్యూస్)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు సీనియర్ నాయకులు వాసునూరి సన్నీ ఆధ్వర్యంలో సోమవారం బోడుప్పల్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్బంగా వసునూరి సన్నీ కేక్ కట్ చేసి , టపాకాయలు కాల్చి నాయకులు,కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకొన్నారు.అనంతరం,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శ్రవణ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వసునూరి సన్నీ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బద్దుల గాలయ్య,సాయి, శ్రీకాంత్,సాంబ,రాజేందర్, మురళి,మల్లేష్,సురేష్, కార్యకర్తలు పాల్గొనారు.

## ఆంగ్లేయుల పై తిరగబడ్డ వీరుడు..తాంతియా తోపె

**- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**

వేములవాడ : భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో గొప్ప నాయకుడు,బ్రిటిష్ వారికి గెరిల్లా పద్ధతిలో ముచ్చెమటలు పట్టించిన తాంతియాతోపే 167వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో తాంతియాతోపే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత ప్రభావంతమైన గొప్ప నాయకులలో తాంతియాతోపే ఒకరని,తాంతీయా తోపే అసలు పేరు రామచంద్ర పాండురంగ తోపేయని,ఆయన ఫిబ్రవరి 16,1814 పూణేలో జన్మించారని, అధికారిక సైనిక శిక్షణ లేకపోయినా,1857 తిరుగుబాటులో అత్యంత సమర్థవంతమైన జనరల్ గా నిరూపించుకున్నారని, మరాఠా పీష్వా నానా సాహెబ్ కు అత్యంత నమ్మకమైన అనుచరుడిగా,కాన్పూర్ లో బ్రిటిష్ వారిపై పోరాటంలో కీలకపాత్ర పోషించారని,బ్రిటిష్ సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టడంలో తాంతియా తోపే గిరిల్లా యుద్ధతంత్రంలో దిట్ట అని,చాలినంత సైన్యం లేకపోయినా చాకచక్యంగా పోరాడి బ్రిటిష్ వారిని బెంబేలెత్తిరించారని,ఝాన్సీ రాణి లక్ష్మీబాయితో కలిసి గ్వాలియర్ ను స్వాధీనం చేసుకోవడంలో మరియు బ్రిటిష్ వారిపై పోరాటంలో





## అంగన్వాడీల్లో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే వేడుకలు'

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యాప్ అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు చిన్నారుల విద్యాభ్యాసం పట్ల తీసుకుంటున్న చర్యలు, బోధిస్తున్న తీరును వారి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం పలువురు చిన్నారుల నుండి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. చిన్నారులకు ఆట,పాటల ద్వారా అక్షరాలు నేర్పుతూ వారికి విద్యాబోధన చేస్తున్నామన్నారు. ఆటపాటలతో కూడిన విద్య చిన్నారుల మెదడు వికాసం చెందిన తోడ్పడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూముల కబ్జాలను అరికట్టండి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నంబర్ 326, 307 లో ఉన్న ప్రభుత్వ భూమిని బస్సు టెర్మినాల్ కోసం, కేంద్రియ విద్యాలయం కోసం, పోలీస్ క్యాంపు కోసం కేటాయించామని ప్రభుత్వం చెపుతుంటే, పత్రికలో వస్తున్నపటికి గతంలో హైడ్రా వచ్చి కూల్చినప్పటికి మళ్ళీ అదే స్థలంలో నిర్మాణాలు సాగుతున్నాయని కావున వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో సిపిఐ జిల్లా నాయకత్వం జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గాజులరామారంలోని ప్రభుత్వ భూమిలో గత సంవత్సరంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు కొంతకాలం కబ్జాలు ఆగిపోయినప్పటికీ మళ్లీ ఇప్పుడు మొదలయ్యాయని ఈ విషయాలను ఎప్పటికప్పుడు సిపిఐ నాయకత్వం, పత్రికలు స్థానిక రెవెన్యూ అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల గతంలో హైడ్రా కూల్చి వేసినప్పుడు ఏ విధంగా అయితే ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు చెడ్డ పేరు వచ్చిందో, పేద ప్రజలు ఇబ్బంది పడ్డారో అదే సంఘటన మరోసారి పునరావృతమయ్యే అవకాశం ఉంది కాబట్టి అలాంటి సంఘటనలు జరగకుండా పేద ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ భూమిని కాపాడడానికి గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కోరారు. అధికారులు సెలవుల్లో ఉన్నప్పుడు మరియు అధికారులు మారినప్పుడు ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని కావున కబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సాయిల్ గౌడ్, మండల కార్యదర్శిలు నరేంద్ర ప్రసాద్, రాములు, కృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ

**-నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**-రిమాండ్ కు తరలింపు**

వలిగొండ ఏప్రిల్ 20 ప్రజాకలం:మహిళ మెడలో నుంచి పుస్తెలతాడును అపహరించిన ఘటన వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం...నాగారం గ్రామానికి చెందిన దాసరి మణెమ్మ తన తమ్ముడు అయిన కట్ట దానయ్య ఇంట్లో నిద్రించింది. కాలకృత్యాల కోసం ఉదయం బాత్రూంలోకి వెళ్లిన సమయంలో అప్పటికే బాత్రూంలో దాగి ఉన్న నాగారం వాసి అయిన ఇక్కుర్తి మహేష్ ఆమెపై దాడి చేసి మెడలో ఉన్న పుస్తెలతాడును దొంగలించాడు.అనంతరం ఆమె నోటిలో ఒక గుడ్డను కుక్కి బాత్రూంలోకి నెట్టివేసి బయట గడియ వేసి వెళ్ళాడు.ఆమె అరుపులు, కేకలు వేయడంతో ఇరుగు పొరుగు వారు వచ్చి



తలుపులు తీశారు.దీనితో గాయాలైన ఆమె ఆసుపత్రికి వెళ్లి చికిత్స అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.ఇట్టి ఘటనపై మనెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## -కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి

## -రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 20 ప్రజాకలం:

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని పహిల్వాన్‌పురం, మాందాపురం, నాతాళ్ళ గూడెం,అక్కంపల్లి, లింగరాజుపల్లి, గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వద్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని,తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునే విధంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రైతుకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.గత సంవత్సరంలో సుమారు 3 లక్షల 77 వేల మెట్రిక్ టన్నుల



ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు,ఈ సంవత్సరం సుమారు 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలిపారు.రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు వడ్లపై క్వింటాల్‌కు 500 బోనస్ అందిస్తున్నామని వెల్లడించారు.ఈ చర్య రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగులు,తూకం యంత్రాలు, మాయిశ్చర్ మీటర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని,ధాన్యం తేమ శాతం పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.రైతులు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కేంద్రాల వద్ద తాగునీరు,ఇతర కనీస సదుపాయాలు కల్పించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించా రు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, డిసిఎస్ఓ రోజా రాణి, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తాహసిల్దార్ దశరథ, మార్కెట్ చైర్మన్ భీమా నాయక్, వ్యవసాయ శాఖ అధికారులు, మండల,గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,ఐకేపీ ప్రతినిధులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు

## రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా

## లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డి నియామకం

రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 20,(ప్రజా కలం)

మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ రాంరెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన లోకల్ గైడ్ దినపత్రిక జర్నలిస్ట్ లు , స్టాఫ్, అడ్వటైజింగ్ సిబ్బంది. రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ చిలకమర్రి రామిరెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ని సోమవారం ప్రకటించింది. ఈ మేరకు సమాచార, ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా కలెక్టర్ లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని సోమవారం ప్రకటించారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా



అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామానికి చెందిన లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డికి అవకాశం దక్కింది. తనకు రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా నియమితులు కావడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# విద్యా సదస్సు ను విజయవంతం చేయండి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్



గజ్వేల్ :20 ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న ఉదయం 10 గంటలకు హైద్రాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర విద్యా సధస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్ లో సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర విద్యా సదస్సు గోడ పత్రిక,కరపత్రాలను జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నాగరాజు,విద్యాసాగర్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ పరిస్థితులు, విద్యారంగ అభ్యున్నతి,అందరికి సమానమైన విద్యను అందించే కామన్ స్కూల్ సిస్టం,ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణం తదితర అంశాలు చర్చించడానికి రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్,గౌరవ అతిథిగా తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నారు.సదస్సులో నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు అను అంశంపై ఏఐఎఫ్ఆర్టీఈ జాతీయ అధ్యక్ష వర్గ సభ్యులు ప్రొఫెసర్ హరగోపాల్,తెలంగాణలో అసమాన విద్య విద్యారంగంలో సంక్షేమం పై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతగింది కాశీం పశ్చిమాషియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు అను అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే.శ్రీనివాస్ ప్రసంగించనున్నారని తెలిపారు.టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు కు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఫిటిఎఫ్ నాయకులు దయానంద్,శ్రీనివాస్ గౌడ్, అర్జున్,ఓటరికారి శ్రీనివాస్,ఆకుల శ్రీనివాస్,తిరుపతి రెడ్డి, మహిళా ఉపాధ్యాయులు స్వరూప,జగదాంబ, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



# నవవధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన కౌన్సిలర్ గోలి మమత సంతోష్

గజ్వేల్:20 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ గోలి మమత సంతోష్ ఆధ్వర్యంలో సోమవారం కూరాకుల దుర్గయ్య,రేణుక దంపతుల కుమార్తె ప్రియ వివాహానికి పుస్తె మట్టెలు చీర సారే అందజేశారు. ఈ సందర్భంగా గోలి మమత సంతోష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖాజా భాయ్,కూరాకుల దుర్గయ్య రేణుక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ నగర్ బస్తీ లో హిందూ సమ్మేళనం



మల్కాజిగిరి ఏప్రిల్ 20(ప్రజా కలం ప్రతినిధి)

నేరేడ్మెట్ నగర్ కాకతీయ నగర్ బస్తీ హిందూ సమ్మేళనం కాకతీయ నగర్ లోని గౌరీ శంకర్ అపార్ట్మెంట్ వద్ద ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ ధర్మ జాగరణ సమన్వయకర్త శ్రీ రామచంద్రుని శ్రీనివాస్ ముఖ్య వక్తగా,విశ్వ హిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ సునీత రామ్మోహన్,మహిళా వక్తగా మరియు ముఖ్య అతిథిగా శ్రీ మహాయోగి మాణికేశ్వరి మాత మానస మహా మందిరం వేద పాఠశాల ఆచార్యులు శ్రీ మల్లికార్జున స్వామి హి రేమట్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ హిందువుల్లో ఐక్యత ఎంతో అవసరమని,అందరూ పరివర్తనను ఆచరించాలని, హిందువులందరూ కులాలకతీతంగా ఐక్యంగా హిందూ వ్యతిరేక శక్తులపై పోరాడాలని కోరారు. సనాతన ధర్మంలో మహిళలను శక్తిగా కొలుస్తారని,భూమినీ గోమాతగా,నదిని గంగా మాతగా,గోవుని గోమాతగా పూజిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురు ఆశా శిష్య బృందం చేసిన కూచిపూడి, భరతనాట్యం మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్థానిక మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బసవేశ్వర స్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి



గజ్వేల్ :20 ఏప్రిల్2026 (ప్రజా కలం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ మహాత్మా బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని బసవేశ్వర స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి,టీ పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి,మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,12వ శతాబ్దపు గొప్ప సామాజిక విప్లవకారుడు,సమ సమాజ స్థాపకుడు,మహాత్మ బసవేశ్వర స్వామి ఆశయాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని,వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,సమీర్, గుంటుకు శ్రీనివాస్,రమేష్,సురేష్, వివిధ పార్టీల నాయకులు,వీరశైవ లింగాయత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక నోడల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు.



గజ్వేల్:20ఏప్రిల్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

ప్రజాపాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గురుకుల పాఠశాలలు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాల్లో జిల్లా కలెక్టర్ నియమించిన ప్రత్యేక నోడల్ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టళ్లలో పర్యటించిన అధికారులు అక్కడి వసతులు, పరిశుభ్రత,ఆహార నాణ్యత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహానికి నోడల్ అధికారిగా నియమితులైన డిపిఆర్ఓ బి.రవికుమార్ సోమవారం గజ్వేల్ ఎస్సీ బాలికల హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి,విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.హాస్టల్‌లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని,ఎల్లప్పుడూ పరిశుభ్రత పాటించాలని,మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని హాస్టల్ సంక్షేమ అధికారి స్వప్నకు సూచించారు.అలాగే వేసవి సెలవుల సమయంలో విద్యార్థులు సెల్‌ఫోన్లతో కాలం వృథా చేయకుండా భవిష్యత్తుకు ఉపయోగపడే పుస్తక పఠనం చేయాలని సూచించారు.ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లరాదని విద్యార్థులకు సూచించారు.



# రైతులకు న్యాయం జరిగే వరకు భు పోరాటం ఆగదు

- అధికారులు స్పంధించి న్యాయం చేయకుంటే ఆమరణ దీక్షలు చేస్తాం
- ఫ్యాబ్ సిటీలో భూ నిర్వాసితుల వంటావార్పు
- ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను ఎలాంటి కేసులు లేని స్థలానికి మార్చాలని రైతుల డిమాండ్
- ప్లాట్ల కోసం జేసిబి తో భూమిని చదును చేస్తున్న రావిర్యాల, జన్నాయి గూడ భూ నిర్వాసితులు



మహేశ్వరం, ఏప్రిల్ 20, (ప్రజా కలం)

మహేశ్వరం మండల పరిధిలోని రావిర్యాల, జన్నాయి గూడ రైతులు ఫ్యాబ్ సిటీలో వ్యవసాయ భూములు కోల్పోయి 22 సంవత్సరాలు గడుస్తున్న వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపో వడంతో నాల్గు రోజుల నుండి ఫ్యాబ్ సిటీలో ఖాళీ స్థలంలో టెంట్ వేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొంతమందికి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేశారు, కాని రిజిస్ట్రేషన్ చేసిన సర్వే నంబర్లలో కేసులు ఉన్నాయని రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం జరిగింది. ఆపిన రిజిస్ట్రేషన్లు వెంటనే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నాల్గు రోజుల నుండి టెంట్ వేసుకొని నిరసన తెలుపుతున్న అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో సోమవారం ఖాళీ స్థలంలో జేసిబి తో భూమిని చదును చేసి ప్లాట్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్న భూ నిర్వాసితులు. రైతులను న్యాయం జరిగే వరకు వంట వార్పు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని రైతులు డిమాండ్ చేశారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com